**విలేఖరులు కావలెను**

ప్రత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM


సంపుటి: 02 సంచిక : 253 బుధవారం, అక్టోబరు 25, 2023 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల : 2

# కేసీఆర్‌కు కక్ష సాధింపు ఉండదు

## కేసీఆర్‌కు కక్ష సాధింపు ఉండదు.. అదే ఉంటే రేవంత్ జైల్లో ఉండేవారు

## రాహుల్, రేవంత్‌ల డీఎన్‌ఏలు మ్యాచ్ కావట్లేదు

## ద్రోహులకు, తెలంగాణవాదులకు మధ్యే పోరు: హరీశ్



సంగారెడ్డి, అక్టోబరు 24 : కేసీఆర్‌కు పని చేయడం తప్ప కక్ష సాధింపు ధోరణి లేదని మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. పక్క రాష్ట్రాల్లో ఇతరులు గెలవగానే వారిని జైలుకు పంపిస్తారని, ఈ విధంగా కేసీఆర్‌కు కక్ష సాధింపు ఉంటే రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో జైలులో ఉండేవారని అన్నారు. 'కుర్చీ కోసం రేవంత్‌రెడ్డి పూటకో మాట మాట్లాడతాడు. పార్టీలు మారతాడు. నోటికి వచ్చిన విధంగా మాట్లాడతాడు. ఆనాడు సోనియాగాంధీని బలి దేవత అని, ఇటలీ బొమ్మ అని తిట్టిన రేవంత్‌రెడ్డి నేడు దేవత అంటున్నాడు' అని ధ్వజమెత్తారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో ఈనెల 30న కేసీఆర్ బహిరంగ సభ నేపథ్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలోనూ, ఫసల్‌వాదిలో మీడియాతోనూ హరీశ్ రావు మాట్లాడారు. రేవంత్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉన్న సమయంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా.. శాసనసభలో మాట్లాడుతూ తన తండ్రి చనిపోతే అంత్యక్రియల అనంతరం స్నానం చేయడానికి విద్యుత్ లేక.. నీరు దొరక్క నీటిని తలపై చల్లుకుని ఇంటికి వెళ్లినట్లు తెలిపారని పేర్కొన్నారు. ఆ సమయంలో తాను సైతం శాసనసభలోనే ఉన్నానన్నారు. రాహుల్‌గాంధీ, తాను బీజేపీతో పోరాడతామని ఆ పార్టీపై పోరాడే డీఎన్‌ఏ నాది అని రేవంత్ రెడ్డి చెప్పారని కానీ, రేవంత్‌రెడ్డి ఏబీవీపీ, టీడీపీలలో పని చేయడమే కాకుండా ప్రస్తుతం కాంగ్రెసలో ఉన్నారని, ఈ క్రమంలో రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిల డీఎన్‌ఏ ఏ విధంగా మ్యాచ్ అవుతాయని ఆయన ప్రశ్నించారు. 'బీఆర్ఎస్, బీజేపీలు ఎప్పటికీ ఒకటి కావు. నీళ్లు, నూనె ఎప్పుడైనా కలుస్తాయా? ఇది కూడా అంతే' అని హరీశ్‌రావు అన్నారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే తెలంగాణ పాలపిట్ట కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు తెలంగాణ కోసం రాజీనామా చేయకుండా పారిపోయిన బీజేపీ, కాంగ్రెస్ నేతలు కిషన్‌రెడ్డి, రేవంత్ రెడ్డిలకు.. తెలంగాణ కోసం ప్రాణత్యాగానికి సిద్ధమైన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జరుగుతున్న ఎన్నికలని హరీశ్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం జరిగినప్పుడు అందరూ పదవులకు రాజీనామా చేస్తే బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రాజీనామా చేయకుండా పారిపోయారని విమర్శించారు.




## ముందుంది మొసళ్ల పండుగ అంటే ఇదేనేమో!

హైదరాబాద్, అక్టోబరు 24 : కర్ణాటక రైతుల విద్యుత్తు ఆందోళనల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు ఆసక్తికర ట్వీట్ చేశారు. కర్ణాటకలో విద్యుత్తు కోతలు శృతి మించడంతో ఆగ్రహించిన రైతులు ఇటీవల ఒక విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో మొసళ్లను వదిలారు. ఈ వీడియోను రీట్వీట్ చేసిన కేటీఆర్.. 'ముందున్నది మొసళ్ల పండుగ అంటే ఇదేనేమో!' అంటూ సెటైర్లు వేశారు. కర్ణాటకలో కరెంటు కోసం రైతులు విద్యుత్తు సబ్‌స్టేషన్లలో మొసళ్లను వదలాలా? అని ప్రశ్నించారు. కర్ణాటకలో అర్ధరాత్రి దాటిన తరువాత త్రీఫేజ్ కరెంటు ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు వినూత్న రీతుల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు.

## ఈ నెల 26న సీఎం వైఎస్ జగన్ తూర్పుగోదావరి జిల్లా పర్యటన



తాడేపల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తూర్పుగోదావరి జిల్లాలో ఈ నెల 26న పర్యటించనున్నారు. రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సోదరుడు విజయ్ గణేష్ మోహన్ వివాహ రిసెప్షన్‌కు సీఎం జగన్ హాజరుకానున్నారు. ఉదయం 10:15 గంటలకు తాడెపల్లి నివాసం నుంచి బయలుదేరనున్నారు. రాజానగరం మండలం దివాన్‌చెరువు డి.బి.వి.రాజు లే-అవుట్‌లో జరగనున్న విజయ్ గణేష్ మోహన్ వివాహ రిసెప్షన్‌కు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. అనంతరం తాడెపల్లికి తిరుగు ప్రయాణం కానున్నారు.




## పొగ.. మంచు.. 158 వాహనాలు ఢీ!

### ఏడుగురి దుర్మరణం.. అమెరికాలో విషాదం

వాషింగ్టన్, అక్టోబరు 24: ఎగుడుదిగుడులు లేని నున్నటి హైవే! 120 కిలోమీటర్లకు పైగా వేగంతో దూసుకుపోతున్న వాహనాలు!!కానీ.. దట్టంగా కమ్ముకొన్న మంచు.. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో చెలరేగిన కార్చిచ్చు కారణంగా కమ్ముకొన్న పొగ వల్ల.. ఒక వాహనం ముందున్న వాహనాన్ని ఢీకొంది! ఆ రెండిటి వెనుకా వచ్చిన మరో వాహనం వాటిని ఢీకొంది. అలా ఒకదాని తర్వాత ఒకటిగా 158 వాహనాలు గుద్దుకొన్నాయి! ఈ తాకిడికి కొన్ని కార్లలో మంటలు చెలరేగి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో పాతికమందికి పైగా గాయాలపాలయ్యారు. అమెరికాలోని లౌసియానా రాష్ట్రం న్యూఆర్లీన్స్ హైవేపై సోమవారం ఉదయం ఈ ఘోరం జరిగింది.

# రాజమహేంద్రి భేటీలో టీడీపీ-జనసేన రోడ్‌మ్యాప్ ఖరారు

## నవంబరు నుంచి జనంలోకి



అమరావతి : రాష్ట్రంలో వచ్చే ఏడాది ఏప్రిల్లో ఎన్నికలు జరుగనున్నాయి. గట్టిగా 160 రోజుల సమయం మాత్రమే ఉంది. ఇందులో ఒక్క రోజు కూడా వృథా చేయకుండా టీడీపీ, జనసేన నేతలు, శ్రేణులు కలిసికట్టుగా ఇంటింటి ప్రచారానికి వెళ్లాలని నిర్ణయించారు. 160 సీట్లు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. తెలుగుదేశం పార్టీ రాజమండ్రి మహానాడులో ప్రకటించిన ఆరు హామీలకు జనసేనాని పవన్ కల్యాణ్ ప్రతిపాదించిన నాలు గు వాగ్దానాలను కలిపి వచ్చే నెల 1న మినీ మేనిఫెస్టోను విడుదల చేయనున్నారు. రాజమహేంద్రవరంలో సోమవారం జరిగిన ఈ రెండు పార్టీల ఉమ్మడి కార్యాచరణ కమి టీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పొత్తు ప్రకటన తర్వాత రెండు పార్టీలూ కలిసి ప్రజల్లోకి వెళ్లడానికి నిర్ణయించిన తొలి కార్యక్రమం ఇదే. సుహృద్భావ వాతావరణంలో అరమరికల్లేకుండా మాట్లాడుకున్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పరస్పరం ఆయా పార్టీల నేతలను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ ఏకాంతంగా 20 నిమిషాలు చర్చించుకున్నారు. తర్వాత జేఏసీ సమావేశంలో పాల్గొన్నారు. 160 రోజుల్లో 160 అసెంబ్లీ స్థానాల్లో గెలవాలన్న ప్లాన్-160పై లోతుగా చర్చించారు. రోడ్‌మ్యాప్ ఖరారు చేశారు. 'భవిష్యత్‌కు గ్యారెంటీ' పేరుతో ఒకటో తేదీ నుంచి 45 రోజులపాటు రాష్ట్రంలో ప్రతి ఇంటినీ సందర్శించి తమ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. వాటిపై వారికి నమ్మకం కలిగించడానికి పార్టీ తరఫున ఇంటింటికీ బాండ్లు అందజేయాలని టీడీపీ ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఇప్పుడీ కార్యక్రమంలో జనసేన సైతం భాగస్వామి కానుంది. తమ పార్టీ ప్రకటించిన ఆరు హామీల గురించి లోకేశ్ వివరించగా.. బాగున్నాయని జనసేన నేతలు మెచ్చుకున్నారు. వీటికి భవన నిర్మాణ కార్మికులు, యువత, రైతులు, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధుల వినియోగానికి సంబంధించిన నాలుగు అంశాలను కూడా కలపాలని పవన్ కోరగా.. టీడీ పీ నేతలు అంగీకరించారు. నిర్దిష్టంగా తమ ప్రతిపాదనలను ఈ నెలాఖరుకల్లా జనసేన అందిస్తుంది. వాటిని కలిపి రెండు పార్టీల ఉమ్మడి మినీ మేనిఫెస్టోను నవంబరు 1న విడుదల చేస్తారు. టీడీపీ అధినేత చంద్రబాబు జైలు నుంచి బయటకు వచ్చాక ఈ మినీ మేనిఫెస్టోకు మరిన్ని మెరుగులు దిద్ది పూర్తిస్థాయి ఎన్నికల ప్రణాళికను ఖరారు చేస్తారు. ఇక అన్నిటికంటే ప్రధానమైనది.. రెండు పార్టీల మధ్య ఓట్ల బదిలీ సాఫీగా జరగడం. ఇది జరగకుండా చూసేందుకు వైసీపీ అనేక ఎత్తులు వేస్తోందని.. రెండు ప్రధాన సామాజిక వర్గాల మధ్య చిచ్చు రేపడానికి రెండు పార్టీల అభిమానుల పేరుతో వైసీపీ పేటీఎం బ్యాచ్‌లు సామాజిక మాధ్యమాల్లో ఖాతాలు తెరిచి పోస్టులు పెడుతున్నాయని లోకేశ్ ఈ సమావేశంలో చెప్పారు. దీనిని కట్టడి చేయడానికి రెండు పార్టీల సామాజిక మాధ్యమాల బాధ్యు లు ఒక సమావేశం ఏర్పాటు చేసుకుని చర్చించాలని, ఉమ్మడిగా పనిచేస్తే వైసీపీని అదుపు చేయడం పెద్ద పని కాదని ఉభయ పార్టీల నేతలు అభిప్రాయపడ్డారు. రెండు పార్టీల నేతలు, కార్యకర్తల మధ్య సుహృద్భావ వాతావరణం ఏర్పడేందుకు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని ప్రకారం పాత ఉమ్మడి జిల్లాలు యూనిట్‌గా సమావేశాలు పెడతారు. ఒక్కో పార్టీ నుంచి 50 మంది చొప్పున భేటీలకు హాజరవుతారు. రాష్ట్ర స్థాయిలో ఇరు పార్టీల నుంచి ఒక్కో సీనియర్ పర్యవేక్షకులుగా వెళ్తారు. కింది స్థాయిలోని రాజకీయ వాతావరణంపై ఈ సమావేశాల్లో చర్చించి ఉమ్మడి వ్యూహం రూపొందించుకుంటారు. ఏవైనా సమస్యలుంటే పరిష్కారంపై ఆలోచన చేస్తారు. కలిసి కూర్చోవడం వల్ల ఐకమత్యం పెరుగుతుందని సమావేశం అభిప్రాయపడింది. ఇప్పటికే అనేక నియోజకవర్గాల్లో కలిసి పనిచేస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేసింది. రాష్ట్ర స్థాయిలోనూ పవన్, లోకేశ్ మినహాయించి మిగిలిన సమన్వయ కమిటీ నేతలు తరచూ సమావేశమై.. ఉమ్మడి రాజకీయ వ్యూహం ఖరారు చేసుకుని దాని ప్రకారం ముందడుగు వేయాలని నిశ్చయించారు.



## ప్రజలు అన్నింటిలో విజయం సాధించాలి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ అక్టోబర్ 24.సోమవారం రోజున వీణవంక మండల కేంద్రంలో విజయదశమి పండుగ సందర్భంగా హుజురాబాద్ బి ఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు చేసే మంచి పనులు అన్నిటిలో విజయం కలగాలని ఆశిస్తూ చేపట్టే ప్ర తి పనిలో విజయం సాధించే శక్తి సామర్థ్యాలు ఎల్లవేళలా మీకు తోడుగా ఉండాలని అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఈరోజు దసరా పూజ మరియు రావణవధ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కౌశిక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణవంక గ్రామం సర్పంచ్ నీల కుమార్ స్వామి, ఎంపిటిసి వైస్ ఎంపీపీ లతా శ్రీనివాస్, వీణవంక ప్రజలు పాల్గొన్నారు.



## హుజురాబాద్ లో కాంగ్రెస్ బూత్ కమిటీల నియామకం

జన సముద్రం న్యూస్ హుజురాబాద్. అక్టోబర్ 24.మంగళవారం హుజురబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు ఆధ్వర్యంలో బూత్ కమిటీలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలేటి సుశీల, యేముల పుష్పలత, ఎండి అప్సర్, ఎర్ర రవీందర్ ,కుర్ర శ్రీనివాస్ గౌడ్, అప్పాల రఘుపతి, ఎర్ర శ్రీనివాస్ ,కొలిపాక సారయ్య, కోడం నర్సింగ్, సలీం, రియాజ్, లక్ష్మి ,సునీత, NSUI నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచారం మొదలు పెట్టిన అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు

ఏ గడపకు వెళ్లిన మీరే గెలవాలంటున్న ప్రజలు

అశ్వారావుపేట జనసముద్రం న్యూస్/అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లిమెచ్చా నాగేశ్వరరావు లి ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టారు.ఈరోజు మెచ్చా నాగేశ్వరరావు మనవడు మరియు మనవరాలి పుట్టినరోజు సందర్భంగా మొదటిగా ఆయన స్వగ్రామమైన తాటిసుబ్బన్నగూడెంలో కుటుంబసమేతంగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులను దీవించారు.అనంతరం మొద్దులగూడెం ఏకులపోతమ్మ తల్లి ఆలయం వద్ద మరియు వడ్లగూడెం మల్లేశ్వరరావు స్వామి గట్టు వద్ద, మందలపల్లి శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద, గణేష్ పాడు విజయదుర్గా అమ్మవారి ఆలయం వద్ద,దమ్మపేట శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దమ్మపేట మల్కారం రోడ్డులో పలువురి ఇంటికి వెళ్ళి భారత రాష్ట్ర సమితి మ్యానిఫెస్టోను మరియు ఆయన గెలిచిన తరువాత చేసిన అభివృద్ధి పనులు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.అలాగే మీడియా మిత్రులతో మాట్లాడుతూ పథకాలు మరియు చేసిన అభివృద్దినే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని.బిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రాబోతుందని అన్నారు అమలు కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు నమ్మట్లేరని.కర్ణాటకలో స్పష్టంగా కనిపిస్తుందని...ఎన్నడూలేని విధంగా నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని.ముఖ్యమంత్రి కేసీఆర్ అడిగిన వెంటనే చేసిపెడుతున్నారాని అన్నారు.ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి తనను దీవించాలని కోరారు... చేసిన మేలు ఎమ్మెల్యే గెలిపిస్తమాని పలువురు అన్నారు..పసుమర్తి విశ్వేరరావు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ వారి ఇంటికి వెళ్ళిన సందర్భంలో 2018 ఎన్నికల్లో భగవంతుడి ఫోటో ఇచ్చానని అదే విధంగా ఎమ్మెల్యే గా గెలిచి వచ్చారని..మళ్లీ ఈరోజు ఫోటో ఇస్తున్నానని ఈ సారి మంత్రి స్థాయిలో వస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విజయదశమి సందర్బంగా జడ్చర్ల లోని జడ్చర్ల మాజీ శాసనసభ్యులు ఎర్ర శేఖర్ అన్న నివాసంలో వెళ్లి మర్యాద పూర్వకు శుభాకాంక్షలు తెలిపిన రాజాపూర్ కాంగ్రెస్ నాయకులు

జన సముద్రం ప్రతినిధి జడ్చర్ల న్యూస్విజయ దశమి రోజు మాజీ జడ్చర్ల శాసనసభ్యులు ఎర్ర శేఖర్ గారు మాట్లాడుతు జడ్చర్ల నియోజకవర్గం లోనీ ప్రజలందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో హాయిగా ఉండాలని దుర్గామాతకు పూజించడం జరిగింది ఈ పండగ తో ఎప్పుడు విజయాలే సాధించాలని రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీ తో గెలిపించలని కోరడం జరిగింది అలాగే రాజాపూర్ మండల నాయకులు కూడా వెళ్లి కాబోయే శాసనసభ్యులు శేఖర్ అన్నకి దసరా శుభాకాంక్షలు తెలిపడం జరిగింది ఈ కార్యక్రమం లో రాజాపూర్ మండల రాజాపూర్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలేమోని లింగం ముదిరాజ్ జిల్లా మైనారిటీ వైస్ చైర్మన్ షబ్బీర్ భాయ్ జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ దార నాగరాజు మధు గారు తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం శ్రీ శృంగేరి మహా సంస్థానంలో విజయదశమి సందర్భంగా ఈరోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి. శ్రీ రాజా రాజేశ్వరి దేవి అలంకారములు



జనసముద్రం అక్టోబర్ 24 జిల్లా స్టాప్ రిపోర్టర్ టెంపుల్ టౌన్ భద్రాచలం. నిత్యాన్నదాన సత్రం నిర్వహణకు 5 వేల ఎకరాలుభూదానం చేసిన హైకోర్టు న్యాయవాది తుంగతుర్తి నరసింహం పంతులు.భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి శ్రీరామనవమి నాడు జరిగే సీతారాముల కళ్యాణానికి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను దర్శించడానికి వచ్చే శ్రీరామ భక్తుల క్షుద్బాధ తీర్చు నిమిత్తం అమ్మవారి భక్తుడైన శ్రీ పమిడిఘంటం వెంకటరమణ హరిదాసు గారిచే 100 సంవత్సరాల కు పూర్వం నిత్యాన్నదాన శ్రీ అంబా సత్రం భద్రాచల దివ్య క్షేత్రంలో ప్రారంభించబడినది.భద్రాచలం శ్రీ సీతారాముల దర్శనం చేసుకోవాలనే భక్తులకు రవాణా సౌకర్యాలు అంతంత మాత్రంగా ఉన్న ఆ రోజుల్లో అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి భద్రాచలం చేరుకునే శ్రీరామ భక్తులకు శ్రీ అంబా సత్రంలో సంతృప్తికరమైన భోజనం లభించేది. అన్నపూర్ణేశ్వరి మాత శుభాశీస్సులతో అన్నదాన (శ్రీ అంబా )సత్రం నిర్మాత వెంకటరమణ హరిదాసు గారు భక్తులకు అన్నదానం ప్రతినిత్యం నిర్విఘ్నంగా జరిపించేవారు.ప్రభుత్వపరంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ నిత్యాన్నదాన శ్రీ అంబాసత్రాన్ని సుమారు రెండు దశాబ్దాల నుండి శ్రీ శృంగేరి మహాసంస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడు తో0ది.హైకోర్టు న్యాయవాది స్వర్గీయ శ్రీ తుంగతుర్తి నరసింహం పంతులుగారు ఈ నిర తాన్నదాన సత్రానికి 5 వేల ఎకరాలకు పైగా భూమిని దానంగా ఇవ్వడం జరిగింది. దీని ఆదాయం ద్వారా వస్తున్న రాబడితో శ్రీ శృంగేరి మహాసంస్థానం శ్రీ అంబా సత్రం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి.ఈ ఉత్సవాలలో విజయదశమికి జరిగే దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు అత్యంత ప్రాధాన్యమైనవి ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.అక్టోబర్ 24వ తేదీ మంగళవారం విజయదశమి సందర్భంగా అమ్మవారికి శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి మరియు శ్రీ రాజ రాజేశ్వరి దేవి అలంకారములతో అమ్మవారికి ఈరోజు విశేష పూజలు నిర్వహించారు. శ్రీ శృంగేరి మహాసంస్థానం వారు నియమించిన ధర్మాధికారి ఆధ్వర్యంలో ప్రతినిత్యం కార్యక్రమం నిర్వహిస్తారు.



వెన్నేపల్లి గ్రామంలో సోమవారం రోజున బతుకమ్మ బండ వద్ద గ్రామ సర్పంచ్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ.గణేష్ గారి అధ్వర్యంలో రావణుడిని దహనం చేసి మరియు భారత నాట్యం అంగరంగ వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆరోగ్యం,ఉప సర్పంచ్ కొత్త.మధుసూదన్ రెడ్డి,కార్యదర్శి జక్కి.తిరుమల,వార్డు సభ్యులు దుంపేటి. అంజ నేయులు,ఈరాల. శ్రీనివాస్,గడ్డం.శేఖర్, పల్లెమీది.కుమార స్వామి,కనుకుంట్ల. రమ రాజు,కొత్త.లక్ష్మీ,మునిపాల.సమత,సుంక.ఉమ అంజనేయులు ,కారోబార్ గడ్డం.రమేష్,గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నీ డీ.జె పాటలకు కోలాటలు వేసారు మరియు గ్రామ ప్రజల,సిబ్బంది పాల్గొన్నారు



## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నా మదన్ లాల్

జన సముద్రం వైరా న్యూస్(అక్టోబర్24):- మండల పరిధిలోని రెబ్బవరం ఖానాపురం గ్రామాల్లో సోమవారం రాత్రి జడ్పీ కో ఆప్షన్స్ సభ్యులు షేక్ లాల్ మహ్మద్ తో కలిసి వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రజల పెద్ద ఎత్తున మదన్ లాల్ కు స్వాగతం పలికారు. గ్రామంలో రెండు చోట్ల జరుగుతున్న బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నా మదన్ లాల్ కోలాటం అడినారు,ఈ సందర్భంగా ఆలయంలో మదన్ లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు,సర్పంచుల సంఘం అధ్యక్షుడు సాదం రామారావు,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు,దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వైరా వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు,మాదినేని ప్రసాద్,మొరంపుడి ప్రసాద్,దోంతేబోయన వెంకటేశ్వర్లు,కీలారి శ్రీనివాస్ రావు,మేదరమెట్ల రాము,గుజ్జర్వపుడి దేవరాజు ,,ఏడుకొండలు ,నాగేశ్వరరావు, వజినేపల్లి చక్రవర్తి ,ముల దుర్గా ,సిగరపు నరేష్,మణీదిప్,ఏలురి నరసింహారావు, మౌలాలీ, గొరెంట్ల చందు, నారపోగు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో బాణోత్ మదన్ లాల్ పూజలు

జన సముద్రం వైరా న్యూస్(అక్టోబర్24):- స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని రెండోవార్డ్లో ఉన్న మహాలక్ష్మి అమ్మవారి ఆలయం నందు దేవీ నవరాత్రులలో భాగంగా సోమవారం రాత్రి వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ కు వల్లేపు రాము ,బత్తుల లింగరావు,బత్తుల వెంకటేష్,వేముల రవి ,బండరు శ్రీనివాస్,ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మదన్ లాల్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చైర్మన్ అర్చకుడు, నిర్వాహకులు సాంప్రదాయ బద్దంగా మదన్ లాల్ కు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మదన్ లాల్ మాట్లాడుతూ ప్రజలందరినీ సంతోషంగా ఉండేలా చూడాలమ్మ అని నా వంతు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు,డాక్టర్ కాపా మురళి క్రిష్ణ,బీఆర్ యస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు,,మద్దేల రవి,మాదినేని ప్రసాద్,మొరంపుడి ప్రసాద్,వనమా చిన్ని,దోంతేబోయన వెంకటేశ్వర్లు,ఏదునురి శ్రీనివాస్ రావు,ముల దుర్గా,పణీతి నాగర్జున్,వజినేపల్లి చక్రవర్తి,దొంతేబోయన గోపి,బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,ఏలురి నరసింహారావు,అప్పారావు, ముదిగొండ పుల్లయ్య,యంద్రతి గోపాలరావు,బుచ్చి రామారావు,రంగ సత్యనారాయణ,యంద్రతి ఉపేందర్,చింతలపూడి వెంకటేశ్వరరావు పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తొర్రూర్ లో అంబరాన్నంటిన రావణాసుర వధ వేడుక

### శక్తి స్థల్ కు భారీ గా తరలి వచ్చిన జనం

### మన సంస్కృతి సంప్రదాయాల ను కాపాడాలి

### రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూర్ డివిజన్ జనసముద్రం న్యూస్ అక్టోబర్-24తొర్రూర్ పట్టణ కేంద్రం లోని అమ్మాపురంము రోడ్డు శక్తి స్థలం వద్ద ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవ స్థాపక అధ్యక్షుడు డా.పి సోమేశ్వరరావు ఆధ్వర్యం లో సోమవారం రాత్రి రావణాసుర వద వేడుక అంగ రంగ వైభవం గా కొన సాగాయి.తారాజువ్వల వెలుగులు,జబర్దస్త్ కళాకారుల ప్రదర్శనలు, పాండవ నృత్య అకాడమీ ఆధ్వర్యం లో క్లాసికల్ డాన్స్, శ్రావణ్ ఈవెంట్ బృందం ఆధ్వర్యం లో డ్యాన్స్ లు ఎంత గానో ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథి గా రాష్ట్ర పంచాయతీ శాఖరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ.,భారతీయ సంస్కృతి సాంప్రదాయాల ను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నాడు సమాజ పరి రక్షణ కోసం శ్రీరాముడు-రావణాసురుడి ని వధించి లోక కళ్యాణం కోసం పాటు పాడడం జరిగిందన్నారు.నేటి ఆధునిక సమాజం లో ప్రజలు చెడు మార్గాల వైపు వెళ్లకుండ చెడ్డ వాళ్ల ను ఆదరించకుండ మంచి మార్గం లో ప్రయాణించాలని కోరారు. తొర్రూర్ పట్టణాన్ని అన్ని రంగాల లో ముందు నిలపడం కోసం నిరంతరం పని చేస్తున్నట్లు తెలిపారు.గత తొర్రూర్,ప్రస్తుత తొర్రూర్ పట్టణాని కి ఎంతో వ్యత్యాసం ఉందన్నారు.ఎలక్షన్ కోడ్ మూలం గా పనుల నిర్వహణ లో కొంత ఆలస్యం జరిగినప్పటికీ ఇంక పూర్తి కావాల్సిన అభివృద్ధి పనులు అనేకం ఉన్నాయన్నారు.రాష్ట్రం లోనే తొరూర్ ను మోడల్ మున్సిపల్ గా మార్చడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా మరో సారి ఆశీర్వాదం అందించాలని పిలుపు నిచ్చారు.ఇరవై యెండ్లు గా నిరంతరాయం గా డా.పి సోమేశ్వరరావు ఆధ్వర్యం లో రావణాసుర వధ వేడుకల ను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీంద్రర్ రావు మాట్లాడుతూ పండుగ సమయాల లో మనుషుల మధ్య మరింత అను బంధాన్ని పెంచే విధం గా సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించే విధంగా వేడుకల ను కొనసాగించడం హర్షినియమన్నారు. జబర్దస్త్ కళా కారుడు, రాజమౌళి, ప్రముఖ యాంకర్ రాములమ్మ వేడుకల లో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. కార్యక్రమం లో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,ఉత్సవ కల్చరల్ డెవలప్ మెంట్ సొసైటీ ప్రతినిధులు డి రాజేష్ నాయక్,కె శ్రీనివాస్,బి అనిల్, పొద్దుటూరు. గౌరిశంకర్, డి.జైసింగ్, ఎస్.సోమేశ్వర్, జె.సురేష్, ఎన్.శ్రీనివాస్, సురేందర్, మున్సిపల్, కౌన్సిలర్,లు, వివిధ,సంఘాల,ప్రతినిధులు,తదితరులు,పాల్గొన్నారు

## పండగపూట విషాదంరోడ్డు ప్రమాదంలో ఇద్దరమ్మాయిలు మృతి





జన్నారం జనసముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలో సోమవారం రోజున రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పొనకల్ గ్రామానికి చెందిన ఇద్దరమ్మాయిలు మృత్యువాత పడ్డారు వివరాల్లోకి వెళితే సోమవారం రోజున రాత్రి 7:30 గంటల ప్రాంతంలో వడ్డేపల్లి చెరువు సమీపాన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టగా ఇద్దరమ్మాయిలు తీవ్ర గాయాల పాలై హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారని జన్నారం ఎస్సై పి. సతీష్ తెలియజేశారు మృతులు పొనకల్ గ్రామానికి చెందిన జోత్స్న సాగర్, ల కూతురు స్వాతిక (18 ) మరొకరు గంగన్న, కూతురు రాహిత్య ( 15) అని అన్నారు.




## దసరా పర్వదినాన కూలీలకు వస్త్రాలు పంపిణీ

జన సముద్రం వైరా న్యూస్:-రోజువారి కూలి పని చేసుకుని జీవించేవారు తో పాటుగా ప్రతి ఒక్కరు దసరా పండుగ సందర్భంగా సుఖ సంతోషాలతో ఉండాలని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు.స్థానిక రామాలయం నందు క్లబ్ వారి ఆధ్వర్యంలో రాయపూడి నారాయణరావు,ఉషా ల పెళ్లిరోజును పురస్కరించుకొని హమాలీలకు నూతన వస్త్రాలు బహుకరణ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడినారు.చెడుపై మంచి సాధించిన విజయంగా అన్యాయంపై న్యాయం గెలిచిన సందర్భంగా అవినీతిపై నీతి గెలిచిన సందర్భంగా ఈ పండుగ జరుపుకుంటున్నామని దీనికి ఎన్నో పౌరాణిక కథలు ఉన్నాయని ఆయన తెలిపినారు.అనంతరం వారి చేతుల మీదుగా ఇరువై మంది హమాలీలకు మొత్తం ఎనిమిది వేల రూపాయలు విలువచేసే పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు,చింతోజు నాగేశ్వరరావు,నూకల శ్రీనివాసరావు,రాయపూడి వెంకటేష్,కొల్లా రాంబాబు,కట్ల సురేష్,బండారు సరిత, రాయపూడి రజిని, పెనుగొండ రిషి వర్ష, చిన్న తదితరులు పాల్గొనినారు.



## కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం దుర్గామాతకు ప్రత్యేక పూజలు

జనసముద్రం న్యూస్ పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం సింగిల్ విండో డైరెక్టర్ దీటి శ్రీనివాస్ మంత్రి కొప్పుల ఈశ్వర్ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ దసరా పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నరసింహ పల్లి లోని దుర్గామాత మందిరం వద్ద చేయడం జరిగింది ఈ పూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడువాలా అరుణ జ్యోతి రవి మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు గాండ్ల స్వామి గ్రామ శాఖఅధ్యక్షులు కొమిరిశెట్టి సత్యనారాయన ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట లచ్చయ్య బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గాండ్ల నరసయ్య నాయకులు అడువాలా చంద్రయ్య కుమ్మరికుంట మల్లయ్య అడువాలా స్వామి దీటి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు





## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన మఠం రాజశేఖర్

చౌడాపూర్ మండల ప్రతినిధి అక్టోబర్ 24/జనసముద్రం న్యూస్ :దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోనీ మందిపల్ గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ను స్థానిక సర్పంచ్ తనయుడు,బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు మఠం రాజశేఖర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువకులను క్రీడల్లో రాణించి శారీరక,మానసిక దృఢత్వాన్ని పెంచుకొని క్రీడల్లో జిల్లా స్థాయిలో,రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.క్రీడల ద్వారా శారీర దృఢత్వంతో సంపూర్ణ ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని అలాగే క్రీడలతో సగటు మనిషి మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉల్లాసంగా ఉంటారు.చదువుతో పాటు యూవకులు క్రీడాలలో పాల్గొనాలనీ,క్రీడాలతోనే మానసిక ఉల్లాసంగా ఉంటారని తెలిపారు.అలాగే క్రీడాకారులకు మొదటి బహుమతి 3000/-రూపాయలు క్రీడాకారులకు వాలీబాల్ ను ఇవ్వడం జరిగింది.రెండవ బహుమతిగా బోయినీ చిన్నయ్య ఇచ్చారు.అలాగే టోర్నమెంట్ విజయవంతం కావడంలో ముఖ్యంగా అవసరమయ్యే సౌండ్ సిస్టంను స్థానిక ఉప సర్పంచ్ సునీత బాల్ రాజు పెట్టించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుగంశెట్టి శివ కుమార్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కావాలి చెన్నయ్య ,సక్కిళ్ళ నర్సింలు ,ఎర్రావాపు కేశవులు, ఉపాధ్యాయులు కృష్ణ,ప్రసాద్, చంద్రకాంత్,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# వైరా బిఆర్ఎస్ కోటకు బీటలు

## మచ్చా ఇంటికి పొంగులేటి

జన సముద్రం వైరా న్యూస్(అక్టోబర్24):- స్థానిక నియోజక వర్గంలో బిఆర్ఎస్ కోటకు బీటలు వారుతున్నవి.కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించక ముందే కాంగ్రెస్ పార్టీ లో పలువురు బి ఆం్ఎస్ నాయకులు చేరేందుకు రంగం సిద్దం చేసుకున్నారు.మండలం లోని సిరిపురం( కె జి) ంగ్రామం లో బిఆర్ఎస్ నాయకులు జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు,మచ్చా నరసింహా రావు,ఆయన తనయుడు మాజీ ఎంపీటీసీ మచ్చా వెంకటేశ్వరరావు (బుజ్జి) ఆహ్వానం మేరకు మాజీ ఎంపి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళ వారం మచ్చా ఇంటికి వచ్చారు.ఈ సందర్భంగా పొంగులేటిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయకులు మచ్చా నరసింహా రావు,మచ్చా బుజ్జి, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బిడికె రత్నం,సిరిపురం సర్పంచ్ భర్త మట్టూరి నాగేశ్వరరావు,పుణ్య పురం సర్పంచ్ గద్దె మల్లి ఖార్జున రావు,వైరా మునిసిపాలిటీ 9,10 వార్డు కౌన్సిలర్స్ సూర్య దేవర వింద్యా రాణి, కర్నాటి నందిని భర్తలు సూర్యదేవర శ్రీధర్.కర్నాటి హనుమంతరావు ,దాచాపురం మాజీ సర్పంచ్ శౌరి,తూము కోటేశ్వర రావు తదితరులు కాంగ్రెస్ పార్టీ లో చేరుటకు సంసిద్ధత తెలిపారు.వీరితో పాటు మండలం లోని మరి కొంత మంది సర్పంచ్ లు ఎంపీటీసీ లు మునిసిపల్ కౌన్సిలర్స్ బిఆర్ఎస్ ను వీడెందుకు సిద్దంగా ఉన్నారని, నియోజక వర్గాని కి అభ్యర్థిని ప్రకటించిన వెంటనే మరో సారి మండలం లో కార్యక్రమం ఏర్పాటు చేసి భారీ చేరికల కు సిద్దం చేస్తున్నామని మచ్చా బుజ్జి తెలిపారు.ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రం లో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తద్యమని,కెసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం తప్పదని అన్నారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీ 10 స్థానాలు గెలుచుకోవడం కూడా తధ్యం అన్నారు.వైరా నియోజక వర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్దే రంగం లో ఉంటారని పొంగులేటి స్పష్టం చేశారు.ప్రాజెక్ట్ ల నిర్మాణం పేరుతో లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన కెసిఆర్, రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. కార్యక్రమం లో బొర్రా రాజశేఖర్,మునిసిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా నియోజక వర్గంలో కాంగ్రెస్ టిక్కెట్ రేసులో ఉన్న బానోత్ విజయా బాయి,పనితి సైదులు,సిరిపురం పరిసర గ్రామాల కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.



## ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ యూనియన్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

### సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కందుకూరి నరేష్ మధిర అక్టోబర్ 24 లారీ డ్రైవర్ల నూతన కమిటీ ఎన్నిక ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ లారీ డ్రైవర్లగా పనిచేస్తున్న డ్రైవర్ల కుటుంబాలకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సంక్షేమ బోర్డును అమలు చేయాలని కోరుతూ ప్రజలకు నిరంతరం వస్తువులను రవాణా చేస్తున్న కార్మికులకు పాలకవర్గాలు ఎటువంటి ప్రయోజనాలు ఇవ్వకుండా వాళ్లను నిర్లక్ష్యం చేస్తుందని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు అన్నారు.. ఈ సందర్భంగా మధిర మార్కెట్ యార్డులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యావసర వస్తువులు సప్లై చేస్తున్న లారీ డ్రైవర్ల కుటుంబాల ఆర్థిక పరిస్థితి అగమ్య ఘోషంగా ఉందన్నారు... ప్రభుత్వం ప్రవేట్ ట్రాన్స్పోర్ట్ లో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి కుటుంబాలకు 10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని, వారి పిల్లలకు విద్యా వైద్యం ప్రభుత్వం అందించాలని, జాతీయ రోడ్డు ట్రాన్స్పోర్ట్ బిల్లు కార్మికుల ప్రయోజనాలు కాకుండా యాజమాన్యాలకు ప్రయోజనంగా ఉన్నాయని యూనియన్ పెట్టుకుంటే 15 రోజుల్లో రిజిస్ట్రేషన్లు చేయాలని, యూనియన్ రిజిస్ట్రేషన్ ఫీజు కూడా ప్రభుత్వం తగ్గించాలని, ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ కార్మికుల ప్రయోజనాన్ని ప్రభుత్వం గాలికి వదిలేస్తుందని మండిపడ్డారు.మధిర ప్రధాన కార్యదర్శిగా వాడపల్లి నాగరాజు అధ్యక్షుడిగా రామాల జయరాజు ఎన్నిక. ఉపాధ్యక్షులుగా లక్క మాల వెంకటేశ్వరరావు, బట్ట కృష్ణ, షేక్ సయ్యద్ పాషా సహాయ కార్యదర్శిగా మీనుగు కృష్ణ, దండపాటి విష్ణు, చిర్రా భూపతి, కోశాధికారిగా మువ్వా రామ కోటేశ్వరరావు, సీఐటీయూ మధిర మండల కన్వీనర్ మధు తదితరులు లారీ కార్మికులు పాల్గొన్నారు.



## రెండోసారి 'సుంకే రవిశంకర్' విజయం తథ్యం

### ముద్దం కుమార్. ఎస్సి సెల్ మండల అధ్యక్షులు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికే మరో సారి పట్టం కట్టనున్నారు.. ఓటర్లు బిఆర్ఎస్ వైపే చూస్తున్నారని కేసీఆర్ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన పథకాలు అందరికి మేలు జరిగే విదంగా ఉన్నందున గెలుపు రవిశంకర్ నే వరిస్తుందని చొప్పదండిలో సుంకే రవిశంకర్ కు ప్రతీ గ్రామంలో ఎంతో ఆదరణ ప్రేమాభిమానాలు ఉన్నాయి అని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు 'ముద్దం కుమార్' అన్నారు.. నిత్యం ప్రజల్లోఉంటూ ప్రజా సేవ చేసే మంచి నాయకుడు రవిశంకర్ అందరికి అందుబాటులో ఉంటాడు కాబట్టి మా రవిశంకర్ అన్న విజయం పక్కా అని చొప్పదండి నియోజకవర్గం ప్రజల కోరుకుంటున్నారు. మేము ప్రతీకార్యకర్త అందరం కష్టపడి వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో మా సుంకే రవిశంకర్ అన్నను గెలిపించి రెండవ సారి అసెంబ్లీ కి పంపుతామణి అన్నారు. చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత సుంకే రవిశంకర్ చొప్పదండి పట్టణంలో 33 కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులు, 100పడకల ఆసుపత్రి మంజూరు వివిద అభివృద్ధి పనుల చేసిన ఘనత రవిశంకర్ దే మరోసారి నియోజక వర్గం ప్రజలు కారు గుర్తుకే ఓటువేసి రవిశంకర్ ను గెలిపించాలన్నారు.. ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణఅధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, బిసి సెల్ పట్టణ అధ్యక్షులు మావురపు మహేష్, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియ మండల కన్వీనర్ దీకొండ రమేష్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి పెద్దెల్లి ప్రభాకర్ పాల్గొన్నారు.



## బాధితుని పరామర్శించిన పొంగులేటి ప్రధాన అనుచరుడు మేకల మల్లి బాబు యాదవ్

కామేపల్లి మండలం జనసముద్రం అక్టోబర్ 24 ఇటీవలకాలికి సర్జరీ చేయించుకుని అనారోగ్యంతో బాధపడుతున్న కామేపల్లి మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన బానోత్ తావుర్య అనే వ్యక్తి ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పరామర్శించారు. వారి కుమారుడు బానోత్ వీరన్నకు, వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి, మెరుగైన వైద్యం కోసం సహాయం చేస్తానని హామీ ఇచ్చారు,భవిష్యత్తులో వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని, ఉపాధిపరంగా అవకాశం కల్పించడానికి, ఆసరా పెన్షన్, ఆరు గ్యారంటీ పథకాలు వచ్చేటట్టు ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ అనిల్ తేజావత్ రవి, నల్లమోతు శ్రీను, సత్తి వీరబాబు,జి శ్రీను, భానోత్ వీరన్న, ఉపేందర్, గుగులోత్ వంశీ చల్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## రామన్నగూడెం తండాలో కన్న కొడుకే కడతేర్చాడు

### కొడుకుకు సహాయం అందించిన తల్లి

అక్టోబర్ 24 జన సముద్రం న్యూస్ తుంగతుర్తి(తడకమళ్ళ రమేష్ జనసముద్రం న్యూస్ ప్రతినిధి)సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం, రామన్నగూడెం తండ కు చెందిన భూక్యా హర్జ తండ్రి గణ్య, వయస్సు:49సం. లు అను అతనికి మరియు అతని భార్య భూక్యా కైక కు భూమి మరియు అప్పుల కి సంబందించిన విషయాలలో గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి గత నాలుగు నెలల క్రితం కైక తన భర్త తో గొడవపెట్టుకొని హైదరాబాద్ కు వెళ్ళి తన కొడుకు భూక్యా సురేష్ వద్దనే ఉంటున్నది. అట్టి గొడవలు మనషులో పెట్టుకొని తన భర్త ను ఎలాగైనా చంపాలనే ఉద్దేశ్యం తో తేదీ: 23.10.23 రోజున దసరా పండగ సందర్భంగా కైక మరియు కుమారుడు సురేష్ లు వారి ఉపాయం ప్రకారం హైద్రాబాద్ నుండి రామన్నగూడెం తండ కు వచ్చి రాత్రి పడుకొని మద్యరాత్రి, తెల్లవారు జామున భూక్యా హర్జ గాడ నిద్రలో ఉన్నది చూసుకొని అతని భార్య అయిన కైక మరియు కొడుకు భూక్యా సురేష్ తమ ఇంటిలో ఉన్న కత్తి పీట తీసుకొని తల పై పలుమార్లు కొట్టి చంపి, కత్తి పీట అక్కడే పడేసి పారిపోయినారు అని హర్జ తమ్ముడు భూక్యా సుందర్ పిర్యాదు మేరకు స్థానిక సీఐ బ్రహ్మమురారి కేసు నమోదు చేసి విచారణ చేపట్టనైనది



## అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన డా.కోట రాంబాబు గారు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కందుకూరి నరేష్ మధిర అక్టోబర్ 24దేవీ నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా మధిర లోని శివాలయం రోడ్ నందు రోషన్ బ్యాచ్ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి విగ్రహం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ వారు డా.కోట రాంబాబు గారికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. విచ్చేసిన భక్తులకు, మహిళలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసి ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరి మీద వుండాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహిళలు మరియు భక్తులు పాల్గొన్నారు.



## నేడు జక్కా సంస్మరణ సభ

### పాల్గొననున్న పలువురు రాజకీయ ప్రముఖులు

జనసముద్రం న్యూస్, అక్టోబర్ 24, బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నేడు ఆయన సంస్మరణ సభను బుధవారం ముష్టికుంట్లలో నిర్వహించనున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తెలిపారు. ఈ సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, అతిథులుగా మధిర శాసనసభ్యులు మల్లు భట్టీ విక్రమార్క, జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, టిటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం, గీత పనివారుల సంఘం రాష్ట్ర కోశాధికారి బొమ్మగాని ధర్మభిక్షం తదితర ప్రముఖులు పాల్గొననున్నారు. పార్టీ కార్యకర్తలు, సానుభూతి పరులు, నాగభూషణం అభిమానులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున్న పాల్గొని సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరారు.

## కోడి పందాల స్థావరం పై దాడి 6 గురి పై కేసు

జనసముద్రం వైరా న్యూస్(అక్టోబర్24):-మండల పరిధి లోని లింగన్న పాలెం గ్రామం లో రహస్యంగా నిర్వహిస్తున్న కోడి పందాల స్థావరం పై వైరా ఎస్ ఐ మేడా ప్రసాద్ సిబ్బంది తో మంగళ వారం సాయంత్రం దాడి చేశారు. ఆరుగురు వ్యక్తుల ను అదుపులోకి తీసుకుని వారి నుండి కోడి పుంజులు, 15,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ తెలిపారు.



## నేడు దెందుకూరు గ్రామంలో అమ్మవారి ఊరేగింపు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కందుకూరి నరేష్ మధిర అక్టోబర్ 24 దెందుకూరు గ్రామంలో శ్రీకోదండరామస్వామి వారి, ఆలయం లో ఏర్పాటు చేసిన శ్రీ.దేవి నవరాత్రులు జరుపుకొనిగ్రామంలో రేపు 4గంటలకు బతుకమ్మలతోకలసిఊరేగింపుగా. వస్తున్నారు కావున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము



## తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు హాజరైన డా.కోట రాంబాబు అరుణకుమారి దంపతులు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కందుకూరి నరేష్ ఎఱ్ఱుపాలెం అక్టోబర్ 24ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గ్రామ వాసి డా.కోట రాంబాబు అరుణకుమారి దంపతులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. మందిరంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి విచ్చేసిన సంఘస్థులకు సిల్వర్ జూబ్లీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా.కోట రాంబాబు అరుణకుమారి దంపతులను మందిర సభ్యులు ఘనంగా సన్మానించారు.



## బిఎస్ పి జిల్లా ఇంఛార్జి ఉదయ్ స్వేరోకి సన్మానం

జన సముద్రం వైరా న్యూస్:- బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంఛార్జిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ సార్ ప్రకటించిన పాఠకులకు విదితమే.ఉదయ్ స్వేరో కి పార్టీ ఆఫీస్ లో నియోజకవర్గ కమిటీ అధ్యర్యంలో సన్మానం చెయ్యడం జరిగింది.ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఎస్పి జెండా ఎగరవేయ్యడమే లక్ష్యంగా అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి బానోత్ రాంబాబు నాయక్ గెలుపే లక్ష్యంగా ఎన్నికల సమరశంఖం మోగిస్తాం అంటూ నియోజకవర్గ బహుజన నాయకులు, ప్రవిణ్ కుమార్ సార్ అభిమానులు,స్వేరోస్ నెట్వర్క్ పనిచేస్తుంది తెలియచేశారు...ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మాడుగుల శరత్ , కె నరసింహారావు,ఏన్కుర్ మండల అధ్యక్షుడు యంగల నరేష్, జూలూరుపాడు మండల అధ్యక్షులు దేవరకొండ నిర్మల, ఉపాధ్యక్షురాలు కొంగల లలిత, వైరా టౌన్ ఇంచార్జి ప్రవిణ్ కుమార్,మండలం నాయకులు నాగరాజు,దంసలపూడి ప్రసాద్,సోషల్ మీడియా ప్రవిణ్,మిసెస్,తదితరులు పాల్గొన్నారు.



## హిందూపూర్ లో ఎమ్మార్పిస్ విశ్వరూప మహాసభ ఇంటింటిప్రచారం

కృష్ణ . అక్టోబర్ 24:ు (జనసముద్రం న్యూస్, రిపోర్టర్ మహేందర్) మండలం హిందూపూర్ గ్రామంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పిస్ నియోజకవర్గ ఇంచార్జి బోడి తేజ మాదిగ మాట్లాడుతూ నవంబర్ 07 న హైదరాబాద్ మహానగరంలో జరుగు విశ్వరూప మహాసభ విజవంతం చేయడానికై నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గనికి తేదీ 30-10-2023 న మందక్రిష్ణ మాదిగ వస్తున్నాడు. కావున మాదిగ, మాదిగ ఉప కులాల నాయకులు, వికలాంగుల హక్కుల నాయకులు మహాజన నాయకులు అన్ని రాజకీయ పార్టీల మాదిగ నాయకులు కార్యకర్తలు అన్ని కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరుతూ ఎస్.సి,లకు ఏబీసీడీ వర్గీకరణ ఎంత అవసరమో వివరించారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బి వెంకటేష్, హిందూపూర్ గ్రామ నాయకులు పరశు రాము,శంకర్, శిద్దు మారెప్ప .తదితరులు పాల్గొన్నారు

జనసముద్రం
బుధవారం, అక్టోబరు 25, 2023



## కృష్ణ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీల్లో నగదు పట్టివేత

### రూ. 71,000/- స్వాధీనం చేసుకున్న

### వి.సతీష్ ఎక్సైజ్ సబ్ ఇన్ స్పెక్టర్

కృష్ణ. అక్టోబర్ 24:ః (జనసముద్రం న్యూస్ రిపోర్టర్ మహేందర్) శాసనసభ ఎన్నికల్లో కోడ్ నేపథ్యంలో మండల పరిధిలోని కృష్ణ చెక్ పోస్ట్ వద్ద మంగళవారం కృష్ణ ఎక్సైజ్ చెక్ పోస్ట్ బృందం పోలీసులు, ఎస్.ఎస్.బి,( సెంటర్ సీమా శాసత్ర బల్) బృందాలతో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. అ తనిఖీ లో భాగంగా ఎలాంటి ఆధారాలు రసీదులేని ఒక వాహనంలో 71000/- రూపాయలు స్వాధీనం చేసుకొని ఆ నగదును సీజ్ చేసి కృష్ణా పోలీస్ స్టేషన్ లోని ఏఎస్ఐ సురేందర్ అఫ్ పోలీస్, కి అప్పగించారని ఎక్సైజ్ సబ్ ఇన్ స్పెక్టర్ వి.సతీష్ తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు పెట్టడానికి ఇతర రాష్ట్రాల తెలంగాణలోకి నగదు, మద్యం విలువైన వస్తువులు ఆక్రమంగా తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ పోలీస్ సిబ్బందిలు చెప్పారు.ఈ తనిఖీల్లో వి.సతీష్ ఎక్సైజ్ సబ్ ఇన్ స్పెక్టర్ ,సురేందర్ ఏఎస్ఐ ఆఫ్ పోలీస్, సయ్యద్ బాషా ఈసీ, సురేష్ పిసి, పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన దసరా సంబరాలు



జనసముద్రం దేవరకొండసయ్యద్ అజ్మతూల్ల అక్టోబర్ 24:దేవరకొండ బాలుర ఉన్నత పాటశాల అవరనాలో సోమవారం రాత్రి షమీ పూజ మరియు రావణ దహనం కార్యక్రమం వైభవాపేతంగా జరిగింది.సీతారామచంద్ర స్వామి దేవాలయం నుండి ఉత్సవ విగ్రహాలు పుర వీధుల్లో ఊరేగింపు గా తెచ్చి పాఠశాల అవరణాలో భక్తుల దర్శనార్థం ఉంచారు. జమ్మి చెట్టు పూజ కోసం జమ్మీ చెట్టు కొమ్మలను ఏర్పాటు చేశారు.రావణ దహన కార్యక్రమం కోసం వేలం పాట నిర్వహించారు.ఇట్టి వేలం పాట లో స్థానిక ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, బాలు నాయక్ కాంగ్రెస్, లాలూ నాయక్ బీ జె పి, కిషన్ నాయక్ కాంగ్రెస్, వెంకటేష్ చౌహాన్ బీ ఎస్ పి, అలంపల్లి నర్సింహ,ముత్యాల రవి కుమార్, చిట్టిపోలు శ్రీధర్ వేలం పాట లో పాల్గొన్నారు. ఆరు లక్షల ఎనభై వేలకు కిషన్ నాయక్ కాంగ్రెస్ వేలం పాట లో దక్కించుకొని రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంను పగిడిమర్రి రఘురామలు అధ్యక్షుడు, కార్యదర్శి నక్క వెంకటేశ్వర్లు, కోషదికారి సిరందరు కృష్ణయ్య మరియు దేవరకొండ కు చెందిన వివిధ దేవాలయ కమిటీ అధ్యక్షులు కార్యక్రమాన్ని నిర్వహించారు.బస్టాండ్ ఎదురుగా పాఠశాల అవరణ లో భక్తులు కిక్కిరిసిపోయారు ప్రధాన రహదరిపై ట్రాఫిక్ ను కంట్రోల్ చేయడం లో స్థానిక పోలీస్ శాఖ దిగ్విజయంగా నెరవేర్చారు.దేవరకొండ దసరా ఉత్సవ కమిటీ వారు భక్తులకు పండుగ శు భాకాంక్షలు తెలియ జేశారు



## భద్రగిరిలో దసరా మండపం వద్ద భక్తిశ్రద్ధలతో

## దేశాభివృద్ధిని కాంక్షిస్తూ శమీవృక్షానికి ప్రత్యేక పూజలు

జనసముద్రం అక్టోబర్ 24 జిల్లా స్టాప్ రిపోర్టర్ టెంపుల్ టౌన్ భద్రాచలం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా ఈరోజు శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతిఏటా దసరా పండుగ నాడు నిర్వహించే విధంగానే ఈరోజు దసరా మండపం వద్ద కు స్వామివారిని దసరా మండపంలోకి వేంచేయింపజేశారు. దసరా మండపం వద్ద ఉన్న శమీ వృక్షాన్ని పూలమాలలతో అలంకరించి శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దసరా మండపం వద్దకు వచ్చిన భక్తులు శమీ వృక్షానికి భక్తి తో ప్రదక్షనలు చేసి తమ కోర్కెలు నెరవేర్చమని వేడుకున్నారు. అత్యంత భక్తి ప్రపత్తులతో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు .వేద పండితులు. అర్చకులు .అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



## వీరాపూర్ గ్రామంలో దసరా పండుగ సందర్భంగా

## కాసాని వీరేష్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్

(జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24) పరిగి నియోజకవర్గం చౌడపూర్ మండలం లో వీరాపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి బహుమతిగా సంపత్ టీం గెలుపొందడం జరిగింది రెండో బహుమతిగా ప్రశాంత్ టీం గెలవడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మాసయ్య గ్రామ సర్పంచ్ జనార్దన్ రెడ్డి చౌడపూర్ మండల ముదిరాజ్ ప్రెసిడెంట్ కృష్ణ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి మెడల్స్ మరియు నగదు బహుమతి, కప్పులను అందించడం జరిగింది. కార్యక్రమంలో చౌడపూర్ టిడిపి మండలాధ్యక్షులు మాసయ్య గ్రామ సర్పంచ్ జనార్దన్ రెడ్డి వీరాపూర్ గ్రామ టిడిపి కమిటీ అధ్యక్షులు రవి. ఎండి ముజీబ్. సత్యయ్య. ఆర్ రమేష్. ప్రశాంత్ రెడ్డి. పాండు. రవీందర్ రెడ్డి. నిరంజన్. సంపత్. శ్రీను. హన్మంత్. బూపతి రెడ్డి.చౌడపూర్ మండల ముదిరాజ్ అధ్యక్షులు కృష్ణ , మరియు గ్రామ యువకులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.




## కొత్త గోల్ తండా గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు

### పథకాలకు ఆకర్షితులై చేరిన కార్యకర్తలు

జనసముద్రం అక్టోబర్ 24అనంతగిరి:అనంతగిరి మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామం నుండి టిపిసిసి ఉపాధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సమక్షంలో అనంతగిరి మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు బాబు నాయక్,ఆధ్వర్యంలో 20 కుటుంబాలు బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా చేరుతున్నారని అన్నారు.ఈ సందర్భంగా పథకాల గురించి మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం కింద వచ్చేవి మహిళలకు ఒకరకమైన వరాలు అని,అందులో గ్యాస్ కేవలం 500 రూపాయలకే ప్రతి నెల కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని,అలాగే రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సు ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం కల్పిస్తుందని ఆమె తెలిపారు.రైతు బంధు ప్రస్తుతం 10వేల రూపాయల నుంచి 1530 రూపాయలకు పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థి పది లక్షల రూపాయలు ఎడ్యుకేషన్ లోన్ సౌకర్యం కల్పిస్తుందని, ఆరోగ్య శ్రీ పథకం కూడా పది లక్షల రూపాయలకు పెంచామని ఆయన తెలిపారు.రేపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 2లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసి నిరుద్యోగుల కల సాకారం చేయడానికి కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో . మండల పార్టీ అధ్యక్షుడు ముసుగు శ్రీనివాస్ రెడ్డి. గ్రామ శాఖ అధ్యక్షుడు వేణు. ఉపాధ్యక్షుడు శివాజీ. సైదులు. కోటేశ్వరరావు. హప్ప. తదితరులు పాల్గొన్నారు.



## బెక్కెం గ్రామంలో బిపిఎల్ సీజన్ 5 విజయవంతం

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం జనసముద్రం ప్రతినిధి శ్యాం అక్టోబర్ 24చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కెం గ్రామంలోని గత ఐదేళ్లుగా జరుగుతున్నటువంటి బెక్కెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా పూర్తి జరిగింది.గత ఈ ఐదు సంవత్సరాల నుండి ఇటువంటి ఆటంకాలు లేకుండా 150 మంది ప్లేయర్స్ తో కూడి ఆరు టీములుగా విభజించి ప్రతి సంవత్సరం దసరా పండుగలో భాగంగా గ్రామ పెద్దలు గ్రామ యువకులు గ్రామ నాయకులు అందరూ కలిసి బెక్కెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటును విజయవంతం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో బెక్కెం ప్రీమియర్ లీగ్ సీజన్ 4. సీజన్ 5 ల లో వరుసగా రన్నర్ విజయాలతో కొనసాగుతున్న బెక్కెం టైటాన్స్ టీం ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల ఎంపిపి సోమేశ్వరమ్మ, చిన్నంబావి మండల జడ్పిటిసి వెంకటరమణ చిన్నారెడ్డి, పెదమారూరు సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, ధారా సింగ్,బెక్కెం గ్రామ సర్పంచ్ బోరెల్లి పద్మమ్మ,గ్రామ ఉపసర్పంచ్ కోషిక సుగుణమ్మ,గ్రామ సింగల్ విండో డైరెక్టర్ వెంకటస్వామి, ముత్యాల వెంకటేష్, దేవుని రాముడు, ఎండి కాసిం,అల్లం కురుమూర్తి, కురుమయ్య,గ్రామ యువకులు,గ్రామ పెద్దలు,బెక్కెం టైటాన్స్ ప్లేయర్స్ బండారి రామకృష్ణ, గురుస్వామి,రాకేష్ ,భాస్కం ారాజు ,అశోక్,విష్ణు,కురుమయ్య, ప్రవీణ్, రాము,శివ దేవేందర్,మహేష్ విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ధూప దీప నైవేద్యం అర్చకులకు వెంటనే జీతాలు చెల్లించండి



జనసముద్రం అక్టోబర్ 24 జిల్లా స్టాఫ్ రిపోర్టర్ టెంపుల్ టౌన్ భద్రాచలంతెలంగాణలోని ధూప దీప నైవేద్యం అర్చకులకు గత నాలుగు నెలలుగా జీతాలు అందక పలు ఇబ్బందులకు గురవుతున్నా రనీ. అసలే అంతంత మాత్రం జీత బ త్యాలతో కుటుంబ పోషణ చేసుకుంటున్న డిడిఎన్ అర్చకులకు వెంటనే జీతాలు అం దేఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల రవికుమార్ శర్మ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి రమణ కోశాధికారి మరింగంటి .రాంబాబు రాష్ట్ర నేతలు ఆర్వి .శ్రీనివాస్ శర్మ కాకరాల శ్రీనివాస్ వెలది. మోహన్ శర్మ సౌమిత్రి .శేషాచార్యులు కన్జర్ల .జగన్ కలకోట. రఘురాం ఆచార్యులు భాస్కర్ శర్మ తదితరులు దేవాదాయ కమీషనర్ కు విజ్ఞప్తి చేశారు.



## ముగిసిన నవరాత్రి వేడుకలు.. ప్రశాంతంగా దసరా ఉత్సవాలు

జన సముద్రం న్యూస్, కోహెడ, అక్టోబర్ 24 :(కోహెడ ప్రసాదరావు)గత తొమ్మిది రోజుల నుండి కొనసాగుతున్న దుర్గా శరన్నవరాత్రి ఉత్సవములు ఘనంగాను, ప్రశాంతంగానూ మంగళవారం ముగిసాయి. సోమవారం దసరా వేడుకలు ఆనందోత్సవాల మధ్య వైభవంగా జరిగాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోహెడ తదితర మండలాల్లో ప్రశాంత వాతావరణంలో వేడుకలు ఘనంగా జరిగాయి.దసరా సందర్భంగా వివిధ ఆలయాల్లో పూజలు నిర్వహించిన జనం సాయం వేళల్లో దేవాలయం సమీపంలో జమ్మి కొమ్మను పాతి గ్రామదేవతలకు పూజలు నిర్వహించి, జమ్మి పూజలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్లో సిబ్బంది జమ్మి పూజలు, వాహన పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంతంలో బంగారం గా పిలిచే జమ్మి ఆకులను ఒకరికొకరు పంచుకొని అభినందనలు తెలుపుకున్నారు. పలు గ్రామాల్లో స్వల్ప ఘర్షణలు మినహా ప్రశాంతంగా ముగిసాయి. కోహెడలో ఎస్సై చందా తిరపతి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహించారు. దుర్గా శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా పలు గ్రామాల్లో ప్రతిష్టించిన దుర్గాదేవి విగ్రహాలను సోమ, మంగళవారాల్లో నిమజ్జన పూజలను నిర్వహించారు. మహిళలు దుర్గామాతకు ఓడిబియ్యముల సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొన్నిచోట్ల బతకమ్మ నిమజ్జన వేడుకలు సోమవారం కూడా కొనసాగాయి.మండలంలోదసరావేడుకలు ఘనంగాను ప్రశాంత వాతావరణంలో ముగిసాయి.



## మున్నూరు కాపుల ఆధ్వర్యంలో ఘనంగా దుర్గామాత శోభయాత్ర

జనసముద్రం న్యూస్ పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం నరసింహులపల్లి గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గ్రామంలో దుర్గామాత శోభాయాత్రను ఆటపాటలతో కోలాటాలతోఘనంగా నిర్వహించారు ఆ తల్లి చల్లని చూపు మా ఊరి పై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ ఉత్సవాలను ఏర్పాటు చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు గాండ్ల స్వామి గ్రామ సర్పంచ్ అడువాలా అరుణ జ్యోతి రవి సింగిల్ విండో డైరెక్టర్ దీ టి శ్రీనివాస్ మున్నూరు కాపు సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు కొమిరిశెట్టి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి లైసెట్టి సంతోష్ ఉపాధ్యక్షుడు కుమ్మరి కుంట లచ్చయ్య నాయకులు దీటి రాజమౌళి ది టి మల్లయ్య అడువల చంద్రయ్య కుమ్మరి కుంట మల్లయ్య ఎడ్ల మహేష్ గాండ్ల నరసయ్య కుమ్మరి కుంట సంతోష్ యూత్ ప్రెసిడెంట్ ది టి మహిపాల్ ఉపాధ్యక్షుడు కుమ్మరి కుంట సంతోష్ కోశాధికారి అడువల సురేష్ యూత్ సభ్యులు స్వామి సంతోష్ స్వామి సాగర్ శివ అనీలు అనీలు శేఖర్ రాఘవేంద్ర బాలు అభిషేకు మహేష్ రాకేష్ శ్రవణ్ సంతోష్ రామ్ చరణ్ రత్నాకర్ సాయిరాం నరేష్ రాజు స్వామి వరుణ్ చంద్రయ్య సందీప్ సతీష్ రవి సంజీవ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు



## ముగిసిన దుర్గామాత ఉత్సవాలు

జనసముద్రం ప్రతినిదిసయ్యద్ అజ్మతుల్లదేవరకొండ అక్టోబర్ 24దేవరకొండ ఎన్ టీ ఆర్ కాలనీలో వెలసిన విధ్యవినయక దేవాలయం నందు గత ఆరెల్లుగా దుర్గా మాత ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న గత పది రోజులుగా మహిళలకే నిత్య పూజలు బతుకమ్మలు కొలాటలు డీ జె పాటలతో సంబరాలు నిర్వహించారు విద్య వినాయక ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గండూరి లక్ష్మణ్ ,గడ్డం బుచ్చయ్య ,వారి అధ్వర్యంలోఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి కార్యకర్తల సహకారంతో ప్రతి ఏటా వైభవాపెతంగా వినాయక చవితి,దుర్గామాత నిర్వహిస్తున్నారు ఇట్టి కార్యక్రమంలో ఎలే చంద్ర శేఖర్ , గండూరీకార్తీక్ ,బొము ్రమహేష్,శివకోరజాల అన్వేష్,రాజు,అరుణ్, భాస్కర్, నాగరాజు ,అజాం,అంజి, గంగాధర్,శ్రీమాన్, శశాంక్, చేతన్,కళ్యాణ్,సాయిరాం,దువ్వాసి నితీష్,తదితరులు పాల్గొన్నారు



## సాయినాథపురం పది రోజులుగా దుర్గా మాత ఘనంగా పూజలు

### ముఖ్య అతిథిగా మల్కాజిగిరి

### బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24(ప్రతినిధి తుపాకుల రమేష్)దసరా నవరాత్రులలో బాగంగా సాయినాథపురం లో గత పది రోజులుగా దుర్గా మాత మండపం ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇక్కడ ప్రతిరోజూ నిత్య పూజలు నిర్వహిస్తున్నారు. ఈరోజు అమ్మవారి సన్నిధిలో అన్నప్రసాద కార్యక్రమం భారీగా నిర్వహించారు. గత మూడు సంవత్సాలుగా ప్రతిఏటా ఇక్కడ మద్దాలి సాయి కుమార్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.





## మాచర్ల టీడీపి ఆఫీసులో " సైకో పోవాలి "

## పత్రాలను దహనం చేసిన నాయకులు, కార్యకర్తలు

జనసముద్రం న్యూస్, అక్టోబర్ 24, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల (రిపోర్టర్ బి.హనుమంతరావు).చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా లోకేష్ పిలుపు మేరకు "సైకో పోవాలి" అని రాసిన పత్రాల దహన కార్యక్రమాన్ని మాచర్ల టీడీపీ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మ రెడ్డి ఆదేశాల మేరకు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమర దుర్గారావు ఆధ్వర్యంలో దసరా పండుగ రోజైన సోమవారం మాచర్ల టీడీపీ ఆఫీసు వద్ద నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు సైకో పోవాలి అంటూ నినాదాలు చేస్తూ పత్రాలను మంటల్లో వేసి వినుత్నంగా తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్ ,మాచర్ల నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు నాగూర్ భాష ,పిన్నం శెట్టి సైదారావు , సీనియర్ నాయకులు బాలశౌరి , మాచర్ల బాబు , చల్లా హరిబాబు ,మంజుల వెంకటేశ్వర్లు, మంజుల అంజి ,అన్వర్ , దానం బాబు , మైనా ,చల్లా రాజారత్నం , కొమరబోయిన రవి యాదవ్,దొడ్డ చంద్రశేఖర్ , యమ్.రమేష్ , గిల్లిపోకు దాసు , ఎస్ కే జానీ, జ్యోతి అంజి, దేరంగుల దాసరయ్య , కొమెర శీను, పిన్నంశెట్టి కృష్ణ , శ్రీను, దేరంగుల ఏడుకొండలు, కామినేని ఆంజనేయులు,మున్నా మధు యాదవ్,ఆరుముల రాజు,ఉప్పుతోళ్ళ అంజి మరియు నియోజకవర్గంలోని వెల్దుర్తి, దుర్గి, కారంపూడి, రెంటచింతల మండలాలకు చెందిన టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# డప్పు రమణకు ఘనంగా నివాళులర్పించిన కవులు గాయకులు,నటులు,ప్రజాసంఘాలు

జనసముద్రం న్యూస్, డాబగార్డెన్స్,విశాఖపట్నం,అక్టోబర్23,ఇటీవల గుండెపోటు తో హఠా న్మరణం చెందిన ప్రజా కళాకారుడు (బహుముఖప్రజ్ఞాశాలి)బుడబండ్ల వెంకట రమణ మూర్తి (డప్పు రమణ) వర్ధంతి సభను స్థానిక అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమణ చివరి రోజుల్లో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా రూపొందించిన స్కిట్ ను కళాకారులు దండు నాగేశ్వరరావు,మౌలాలి పర్యవేక్షణలో ప్రదర్శించారు,, రమణ తో సానిహిత్యం వున్న పలువురు ప్రజలు, కళాకారులు,స్నేహితులు,పోలీసులు హాజరయ్యి నివాళులు అర్పించారు,,హెడ్ కానిస్టేబుల్ బీసెట్టీ ఈశ్వరరావు తనకు డప్పు రమణ 25 సంవత్సరాలుగా తెలుసునని తమ యొక్క పోలీస్ డిపార్ట్మెంట్ కు చెందిన యెన్నో కార్యక్రమాల్లో రోడ్డు ప్రమాదాలు అంశం పై యెన్నో గీతాలు ఆలపించాడని నగర పోలీస్ కమిషనర్ తో సహా ఏంతో మంది పోలిస్ వున్నతాధి కారులు డప్పు రమణను అభినందించారు అని చెప్పారు. హాస్య ప్రియ క్లబ్ అధ్యక్షులు ఇమంది ఈశ్వరరావు మాట్లాడుతూ తాను రమణ కలసి కొన్ని వీధి నాటికలలో కలసి నటించడం జరిగింది అని చెప్పారు,,అరసం శ్యామ్ సుందర్ మాట్లా డుతూ రమణ కంఠం నుంచి జాలువారిన గీతాలు ఈ ప్రపంచం ఎంతకాలం వుంటాదో అంత కాలం రమణ గీతాలు సజీవం గా వుంటాయి అని చెప్పారు,,అనంతరం రంగస్థల సీనియర్ కళాకారిణి హేమ మాట్లాడుతూ తనను హేమక్క అని ఏంతో అభిమానం గా రమణ పిలిచే వాడని ఏంతో కాలంగా ప్రజానాట్యమండలి కళాకారులుగా తాను రమణ సుబ్బారావు, బంగార్రాజు,మేమంతా కలిసి ఎన్నో నాటికల్లో నటించామని చెప్పారు,, తాను,ధన, రమణ,త్రినాథ్,గత3 నెలలుగా కలసి వీధి నాటికలలో నటిస్తున్నామ ని ఇంతలోనే రమణ మరణ వార్తను వినాల్సి వొచ్చింది అని కన్నీటి పర్యంతం అవుతూ తన యొక్క నివాళి సందేశం లో పేర్కొన్నారు, ,,అనంతరం కామెడీ క్లబ్ అధ్యక్షులు మస్తాన్ రెడ్డి,నివాళి అర్పిస్తూ రమణ అసలు పేరు ఎవరికి తెలియదు అని కేవలం డప్పు రమణ గానే అందరికీ తెలుసునని చెప్పా రు. అనంతరం రమణ సహనటుడు సూపర్ డూపర్ డిస్కో డాన్సర్ కళాకారుడు బంగార్రాజు మాట్లాడుతూ తాను రమణ అడవి రాజు యెన్నో ప్రజానాట్యమండలి కళాకారులుగా యెన్నో నాటక ప్రదర్శనలు ఇచ్చామని ఒకే రోజు తమ యొక్క గురువుగారు దండు నాగేశ్వరరావు దర్శకత్వంలో 100నాటికలు ప్రదర్శించామని చెప్పారు,,అనంతరం గాయకులు, నటులు, దర్శకులు మౌలాలి మాట్లాడుతూ తాను ఎక్కడ వున్న డప్పు రమణ తనను మౌలాలి అన్న అని ఏంతో అభిమానం గా పిలిచేవాడు అని తాను రమణ కలసి విజయవాడలో పాటలు పాడటం,డప్పు వాయించడం నేర్చుకున్నాం అని చెప్పారు. ఇటీవల హైదరాబాద్, విజయవాడ,



వరంగల్ ప్రాంతాలలో తన స్వీయ రచనలో దండు నాగేశ్వరరావు దర్శకత్వంలో బి ఐ యశ్ హాల్ మార్క్ పై వీధి నాటికలు ప్రదర్శించామని అందులో డప్పు రమణ కూడా నటించాడు అని చెప్పారు,, పి యన్ యం నగర కార్యదర్శి చంటి మాట్లాడుతూ రమణ సులాభ్ కాంప్లెక్స్ కార్మికుల సమస్యల పై ఏన్నో పోరాటాలు చేశాడని వాటి పై యెన్నో గీతాలు ఆలపించాడు అని తన యొక్క నివాల్లి సందేశంలో పేర్కొన్నారు,,మరో కళాకారిణి సివజ్యోతి మాట్లాడుతూ తాను రమణ ఒక ఇంట్లో కుటుంబసభ్యులు గా వుండే వారమని రమణ తనకు సోదర సమానుడు అని చెప్పారు,,అనంతరం రసజ్ఞ సాంస్కృతిక సంక్షేమ సేవసంఘం వ్యవస్థాపకులు దర్శకులు డాక్టర్ వేమాలి త్రినాథ్ మాట్లాడుతూ తమ సంస్థ బ్యానర్ పై డప్పు రమణ యెన్నో వీది నాటికల్లో నటించాడు అని అన్ని వీధి నాటికల్లో ప్రధాన పాత్రలు పోషించాడు అని తనకు రమణకు మధ్య పరిచయం 3,4 సంవత్సరాలు అయిన తమ ఇద్దరి మధ్య చాలా శానిహిత్యం ఏర్పడింది అని చెప్పారు,,రమణ మరణం తనకు తీరని లోటని చెప్పారు, ,అనంతరం రచయిత,దర్శకులు,జిల్లా బాక్సింగ్ కోచ్ దండు నాగేశ్వరరావు మాట్లాడుతూ తనకు రమణ 30సంవత్సరాలుగా తెలుసునని రమణను ఒక కళాకారుడిగా మార్చింది తానేనని రమణ నటుడుగా గాయకుడిగా ప్రజానాట్యమండలి,పరిషత్, నంది నాటకాల్లో పాల్గొన్నాడు అని చెప్పారు. రమణ తనకు ఒక పుత్రుడు లాంటి వాడని చెప్పారు,,అనంతరం అడవి రాజు మాట్లాడుతూ తాను, రమణ,బాలకృష్ణ,మేమంతా కలిసి యెన్నో ప్రజానాట్యమండలి కళాకా రులు గా యెన్నో ప్రదర్శనలు ఇచ్చామని చెప్పారు,,ఇంకా ఈ కార్యక్రమంలో సుబ్బారావు, మొహిద్దీన్,మల్లిక,దనంజై, కార్మిక నాయకులు వై రాజు,మరియు రమణ స్నేహితులు,రమణ బంధువులు,తదితరులు హాజరయ్యారు,,ఈ కార్యక్రమానికి వై అప్పారావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు,,మౌలాలి వందన సమర్పణ చేశారు,,



## ఎటపాక మండలంలో ని కెయన్ పురం గ్రామం నుండి భారతీయ పార్టీ లోకి చెరికలు

జన సముద్రం న్యూస్ 24 అక్టోబర్ ఎటపాక అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం కెయన్ పురం గ్రామం లో ఈరోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కుంజా. సత్య నారాయణమ్మ మండల అధ్యక్షులు మోదుగు. పెరమయ్య .సమక్షంలో మర్మం. రాంబాబు, మర్మం. వీరభద్రం, మర్మం. సీతారాములు, కేతే. బ్రహ్మం, కేతి. కుమారి, మర్మం. చిట్టిమ్మ, ఉటూరి. రమణమ్మ, ఉటూరి. బాలకృష్ణ, ఇరప. జ్యోతి, గారం. అంజిబాబు మొదలగు వారు 10 కుటుంబాలు భారతీయ జనతపార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కుంజా సత్యనారాణమ్మ మాట్లాడుతూ మన భారత దేశంలో మన ప్రధాని నరేంద్ర మోడీ చేసే అభివృద్ధిని చూసి వివిధ గ్రామాల నుండి బిజెపి పార్టీ లోకి రాష్ట్ర వ్యాప్తంగా చేరడానికి సిద్ధంగా ఉన్నారని రాబోయే 2024ఎన్నికలలో మన బిజెపి పార్టీ ని గెలిపించుకుంటే మన రాష్ట్ర అభివృద్ధి జరుగుతుంది అని కార్యకర్తలు అందరికి తెలియజేడం జరిగింది. అలాగే రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి నోములు. రామారావు యస్ టి మోర్చా జిల్లా అధ్యక్షులు తుర్రం అశోక్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 9సం పరిపాలన లో అనేక పథకాలు ముద్ర యోజన పథకం ఉజ్వాలా యోజన జలజీవన మిషిన్ విశ్వ కర్మ యోజన పథకములు అందరికి అందేటట్లుగా మన ప్రధాని నరేంద్ర మోడీ నేత్రుత్వంలో ప్రజలకు అన్నీ రకాల ప్రయోజనాలను అందించటం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం లో ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం. జయమ్మ, యస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు చింత. దుర్గారావు, మండల కార్యదర్శి, రాజు,మరియు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.



## యర్రబాలెంలో 9వ రోజు కాళికాదేవి గా కన్పించిన కనకదుర్గమ్మ అమ్మవారు

జనసముద్రం న్యూస్, అక్టోబర్ 24, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం (రిపోర్టర్ బి.హనుమంతరావు).మండలంలోని యర్రబాలెం గ్రామంలోని శ్రీ హరిహర బాలనాగేంద్రస్వామి దేవాలయంలో కొలువై ఉన్న అమ్మవారు నవరాత్రులలో భాగమైన తొమ్మిదవ రోజు (విజయదశమి) సోమవారం కాళికాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. విజయదశమి కావటంతో దేవాలయంలోకి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు, పెద్దలు, పిల్లలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అనంతరం గుడిలోకి వచ్చిన భక్తులకు అయ్యగారు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## 29న చలో గుంటూరు పిలుపునిచ్చిన నూర్ భాషా ముస్లిం దూదేకుల సంఘం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి రిపోర్టర్ శంకర్ రాజు అక్టోబర్ అక్టోబర్ 24 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా నూర్ భాషా ముస్లిం దూదేకుల సంఘం అధ్యక్షులు కె.ఇమాములు ఆధ్వర్యంలో రైల్వేకోడూరు మండలంలోని నూర్ భాషా ముస్లిం దూదేకుల కుల సంఘం నాయకులు, పెద్దలు, యువకులు కలసి సమావేశపరిచడం జరిగింది. ఈ సమావేశంలో రైల్వే కోడూరు నియోజకవర్గ నూర్ భాషా ముస్లిం దూదేకుల సంఘం నాయకులు వలీ మాట్లాడుతూ దూదేకుల కులస్తులైన మనం రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నామని ఏ నియోజకవర్గంలో తీసుకున్న అన్ని కులాలతో పోలిస్తే దూదేకుల కులానికి సంబంధించి రాజకీయలలో పోటీ చేసే అవకాశాలు కానీ రాజకీయ రిజర్వేషన్ల విషయంలో కానీ కేవలం 1 పర్సెంట్ కూడా లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దూదేకుల కులస్తులు 20 లక్షలకు పైగా జనసంఖ్య కలిగి ఉన్నారని వీరందరిలో ఎక్కువ శాతం విద్యావంతులు, మేధావులు, రాజకీయ పరిజ్ఞానం కలిగిన వారు ఎంతో మంది ఉన్నప్పటికీ రాజకీయంగా వెనకబడి ఉన్నాము అంతేకాకుండా నూర్ భాషా ముస్లిం దూదేకులు అంటే నీతికి నిజాయితీకి మారుపేరుగా పేరుపొంది ఉన్నాము. కాబట్టి మనమందరం ఒక ఐక్యత తో ముందుకు వెళ్లి రాజకీయ ప్రవేశం కోసం పోరాటం చేసి దూదేకుల కులస్తులు కూడా రాజకీయంగా ఎన్నికలలో పోటీ చేయడానికి రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వానికి గుర్తొచ్చి, గుర్తుండి పోయేలా పెద్ద ఎత్తున పోరాటం చేయాలని వచ్చే ఎన్నికలలో మన సంఘీయులను శాసనసభకు గానీ లోక్ సభకు గానీ పంపించే విధంగా మనం కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.దీని ద్వారా వెనకబడిపోయిన మన కులం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అందుకు కారణం చేతనే అక్టోబర్ 29వ తేదీన చలో గుంటూరు కార్యక్రమం ద్వారా గుంటూరులో నూర్ భాషా ముస్లిం దూదేకుల మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాబట్టి అక్టోబర్ 29న జరిగే నూర్ భాషా ముస్లిం దూదేకుల మహాసభను జయప్రదం చేయడానికి మన అన్నమయ్య జిల్లా నుండి పెద్ద ఎత్తున చలో గుంటూరు కార్యక్రమానికి ప్రతి ఒక్క నూర్ బాష ముస్లిం దూదేకుల నాయకులు, పెద్దలు, యువకులు భారీ ఎత్తున బయలుదేరి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి నూర్ భాషా ముస్లిం దూదేకుల మత పెద్దలు బోధనకు వల్లి, సుంకేసుల సుభాన్, బోధనపు మహబూబ్ భాష, బోధనపు మౌలాలి,బోధనపు మస్తాన్,సుంకేసుల రహీం, పాలగిరి మౌలా,బోధనపు చిన్న మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.




## అనంతలో జగనాసుర దహనం

జన సముద్రం న్యూస్,24 అక్టోబర్,అనంతపురం.చంద్ర బాబు నాయుడు గారి అక్రమ రిమాండ్ కు నిరసనగా రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు అనంతపురం ఆదర్శ్ నగర్ లో జగనాసుర దహన కార్యక్రమాన్ని తలపెట్టిన చంద్ర దండు ప్రకాష్ నాయుడు నీ అడ్డుకుని అనంతపురం నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ కార్యక్రమంలో దివాకర్ నాయుడు, చంద్ర శేకర్ నాయుడు,మల్లేష్,సుధాకర్, సుభన్,సికిందర్,ఖాజా నిజాముద్దీన్తదితరులు పాల్గొన్నారు.



## బాలాజీనగర్ లో ఘనంగా జరిగిన ముత్యాలమ్మ తల్లి జాతర

జనసముద్రం న్యూస్, అక్టోబర్ 24, నల్గొండ జిల్లా, పీఏపలి మండలం .బాలాజీనగర్.దసరా పండుగలో భాగంగా బాలాజీ నగర్ తండాలో ముత్యాలమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామస్థుల ఆరాధ్యదైవం ముత్యాలమ్మకు ఇంటికొక యాటను నైవేద్యంగా సమర్పించటం వీరి తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ముత్యాలమ్మకు గ్రామస్తులు పూజలు చేస్తారు. తర్వాత గ్రామంలోని అందరూ మొక్కుబడిగా ఇవ్వాలని అనుకున్న ఎవరి యాటలను వారు తీసుకొని వచ్చి ముత్యాలమ్మ తల్లికి గుడి దగ్గర చేరుకుంటారు. మొదటగా ఆ ఊరి గ్రామ పెద్ద రెండు యాటలను ముత్యాలమ్మ దగ్గర ఉన్న కత్తితో ఒకొక్క యాటను ఒక్కొక్క ఏటు చొప్పున రెండు యాటలను రెండు ఏటులకే తలలు ఎగిరి పడేలా నరకుతాడు. ఇది ఆ ఊరి తరతరాలుగా వస్తున్న ఆచారం. ఇక తర్వాత ఎవరి యాటలను వారు ముత్యాలమ్మ గుడి దగ్గరే తలలు కోసి తలలను ముత్యాలమ్మ గుడి ముందు మరుసటిరోజు వరకు ఉంచుతారు. ఆ సమయంలో గుడి ముందు నేలంతా రక్తంతో తడిసి పోతుంది. ఇక యాటల మొండాలను వారి వారి ఇళ్లకు తీసుకు వెళ్లి వండుకొని మొదటగా కొంచెం ముత్యాలమ్మ తల్లికి నైవేద్యంగా పెట్టిన తర్వాత ఇక ఇళ్ళలో అందరూ తింటారు. ఇలా చేయడం వల్ల ఆ ముత్యాలమ్మ తల్లి అందరినీ కాపాడుతుందని, ఆ తల్లిని దర్శించుకున్న అందరినీ చల్లగా చూస్తుందనీ భక్తుల నమ్మకం. ఈ జాతర ప్రతి సంవత్సరం దసరా పండుగ రోజు నిర్వహిస్తారు. ఈ జాతరలో పెద్దలు, మహిళలు, యువకులు, యువతులు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ జాతర కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సంగు నాయక్, మెగావత్ రామకృష్ణ , మెగావత్ గోపాలకృష్ణ , తార, బాజు , కల్పన, పత్తి, శ్రీనివాస్, రేఖ్యా , క్రాంతి, చందు, చిన్ననాయక్, జయరాం తదితరులు పాల్గొన్నారు.



## యర్రబాలెంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మల నిమజ్జనా కార్యక్రమం

జనసముద్రం న్యూస్, అక్టోబర్ 24, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం (రిపోర్టర్ బి.హనమంతరావు).దసరా పండుగను పురస్కరించుకొని దేవీ నవరాత్రుల్లో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన బతుకమ్మలకు తొమ్మిది రోజుల నుండి చేసిన పూజలు అనంతరం మంగళవారం బతుకమ్మలను డీజె పాటలతో కోలాటం వేసుకుంటూ గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు, మహిళలు, యువకులు, యువతులు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నాదెండ్ల మనోహర్ గారికి శుభాకాంక్షలు తెలిపిన రైల్వేకోడూరు జనసేన సీనియర్ నాయకులు మర్రి రెడ్డి ప్రసాద్

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి రిపోర్టర్ శంకర్ రాజు అక్టోబర్ 24జనసముద్రంన్యూస్( రూరల్ న్యూస్)జనసేన పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెళ్ల మనోహర్ గారి నియోజకవర్గ0 అయిన తెనాలిలో విజయదశమి పర్వదినాన జరిగిన తెనాలి నియోజకవర్గం జనసేన పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో రైల్వే కోడూరు నుండి జనసేన పార్టీ నాయకుడు మర్రి రెడ్డి ప్రసాద్ పాల్గొని నాదెళ్ల మనోహర్ గారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ దళిత జనసేన నాయకులు దేగల మహేష్ గారు కూడా పాల్గొనడం జరిగింది.



## విజయదశమి సందర్భంగా చీరలు పంచిన మాజీ మంత్రి పల్లె

జనసముద్రం న్యూస్:అక్టోబర్,24.శ్రీ సత్యసాయి జిల్లా:జిల్లా ఇంచార్జ్ సోమశేఖర్:శ్రీ సత్యసాయి జిల్లా,పుట్టపర్తి న్యూస్: మామిళ్ళకుంట క్రాస్ లోని లలితా ఆస్ట్రాలజీ యోగా సెంటర్ నిర్వాహకులు వర్మ స్వామి ఆధ్వర్యంలో లలితా మహేశ్వరి అమ్మవారికి విజయదశమి సందర్భంగా హెూమం నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తాదులకు అన్నదానం చేసి విజయదశమి కానుకగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు.ముందుగా లలిత మహేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ పవిత్రమైన రోజు ఈ పవిత్రమైన కార్యంలో తనని భాగస్వామ్యం చేసినందుకు ట్రస్ట్ నిర్వాహకులకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పల్లెతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.




# టాప్‌గేర్‌లో లగ్జరీ కార్లు

## బెంజ్, ఆడీ, బీఎండబ్ల్యూ, జేఎల్‌ఆర్‌కు డిమాండ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 24: దేశవ్యాప్తంగా లగ్జరీ కార్లు టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నాయి. ఏడాదికి ఏడాదికి అమ్మకాలు అంతకంతకు పెరుగుతున్నాయి. కస్టమర్లు విలాసవంతమైన, అత్యధిక ఫీచర్స్ ఉన్న కార్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతుండటంతో ప్రతియేటా రెండంకెల వృద్ధిని నమోదు చేసుకుంటున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ లగ్జరీ కార్ల విక్రయాలు మాత్రం ఏటేటా పెరుగుతున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ చివరినాటికి 33 వేల యూనిట్లు అమ్ముడయ్యాయి. 2022లో అమ్ముడైన 36 వేల స్థాయికి ఇంచుమించుకు చేరుకున్నాయి. ప్రస్తుత పండుగ సీజన్ కూడా జతవనుండటంతో ఈ ఏడాది 43 వేల నుంచి 45 వేల యూనిట్లకు చేరుకోనున్నాయని మార్కెట్ వర్గాలు అంచనావేస్తున్నాయి. ప్రధానంగా మెర్సిడెజ్ బెంజ్, ఆడీ, బీఎండబ్ల్యూ, జేఎల్‌ఆర్, వోల్వోలు లగ్జరీ కార్ల విక్రయ మార్కెట్లో ఉన్నాయి. 2018లో భారత్‌లో 41 వేలుగా ఉన్న లగ్జరీ కార్ల మార్కెట్ కరోనా దెబ్బకు కుదేలైంది. 2020 నాటికి ఇది 18 వేల నుంచి 19 వేలకు పడిపోయింది. ఆ తర్వాతి ఏడాది కూడా అంతంత మాత్రంగానే ఉండటం, 2022లో మాత్రం తిరిగి కోలుకున్నది. గడిచిన సంవత్సరంలో 36 వేల యూనిట్లు అమ్ముడయ్యాయి.

### ద్రవ్యోల్బణం-వడ్డీరేట్ల సవాళ్లు

ద్రవ్యోల్బణం రికార్డు స్థాయిలో పెరుగుతుండటం, అధిక వడ్డీరేట్లు దేశీయ ఆటోమొబైల్ ఇండస్ట్రీపై ప్రతికూల ప్రభావం చూపుతున్నది. అధిక ద్రవ్యోల్బణం కారణంగా వడ్డీరేట్లు మరింత పెరుగుతాయన్న అంచనా కొనుగోళుదారుల్లో నెలకొన్నది. దీంతో కార్లను కొనుగోలు ప్రక్రియను వాయిదావేస్తున్నట్టు ఆటోమొబైల్ ఇండస్ట్రీ వర్గాలు వెల్లడించాయి. బుకింగ్ చేసుకున్న కారుకు కనీసంగా మూడు నుంచి ఆరు నెలల సమయం పడుతుండటం కూడా ఇందుకు కారణం.

మెర్సిడెజ్ బెంజ్.. : జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ బెంజ్ జనవరి నుంచి సెప్టెంబర్ నాటికి తొమ్మిది నెలల్లోనే 12,768 యూనిట్లను విక్రయించింది. క్రితం ఏడాది అమ్ముడైన దాంతో పోలిస్తే 11 శాతం అధికమని పేర్కొంది. రికార్డు రెండంకెల వృద్ధిని నమోదు చేసుకోవడం కూడా ఇదే తొలిసారి.

బీఎండబ్ల్యూ.. : మరో లగ్జరీ కార్ల సంస్థ బీఎండబ్ల్యూ 9,580 యూనిట్ల వాహనాలను విక్రయించింది. బీఎండబ్ల్యూ, మినీ బ్రాండ్‌లతో పలు మాడళ్ళను దేశీయంగా విక్రయిస్తున్నది.

ఆడీ.. : గత తొమ్మిది నెలల్లో 5,530 యూనిట్లను విక్రయించింది ఆడీ. 2022 ఏడాది ఇదే సమయంలో అమ్ముడైన 1,343 యూనిట్లతో పోలిస్తే 88 శాతం అధికం.

వోల్వో కార్ ఇండియా.. : స్వీడన్‌కు చెందిన కార్ల సంస్థ వోల్వో ఇండియా కూడా అమ్మకాల్లో 40 శాతం వృద్ధిని కనబరిచింది. జనవరి–సెప్టెంబర్ మధ్యకాలంలో సంస్థ 1,751 యూనిట్ల వాహనాలను విక్రయించింది.

జేఎల్‌ఆర్ ఇండియా.. : జేఎల్‌ఆర్ ఇండియా రికార్డు స్థాయి పనితీరు కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో అమ్మకాలు 105 శాతం ఎగబాకి 2,356 యూనిట్లకు చేరుకున్నాయి. గతేడాది ఇది 1,308గా ఉన్నది.



# అదానీ టోటల్ షేరు 85%

ముంబై, అక్టోబర్ 24: కృత్రిమంగా ప్రమోటర్లు పెంచిన కారణంగా అదానీ గ్రూప్ షేర్లు అధిక విలువలకు ట్రేడవుతున్నాయని, అవి 85 శాతం పతనమవుతాయంటూ యూఎస్ హెడ్జ్ ఫండ్ హిండెన్‌బర్గ్ ఈ ఏడాది జనవరిలో పేర్కొన్న మేరకు తాజాగా అదానీ టోటల్ గ్యాస్ షేరు అదే విలువకు పడిపోయింది. అదానీ గ్రూప్ పలు షెల్ కంపెనీలకు నిధుల్ని మళ్లించి, షేర్లను ఇష్టానుసారం పెంచివేసిందని, పలు కార్పొరేట్ మోసాలకు పాల్పడిదంటూ జనవరి 24న హిండెన్‌బర్గ్ ఒక రిపోర్ట్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నివేదిక వెలువడినంతనే అదానీ గ్రూప్ మార్కెట్ విలువ రూ. 10 లక్షల కోట్లకుపైగా కరిగిపోయిన విషయం విదితమే. అటుతర్వాత మరో యూఎస్ ఫండ్ జీక్యూజీ పార్టనర్స్ పెట్టుబడులతో కొంతమేరకు అదానీ గ్రూప్ షేర్లు కోలుకున్నా, ఇటీవల తిరిగి తగ్గుముఖం పడుతున్నాయి. అందులో సిటీ–గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ అయిన అదానీ టోటల్ షేరు బీఎస్‌ఈలో సోమవారం నాటి రూ. 575కు తగ్గింది. జనవరి 24న ఈ షేరు ధర రూ.3,892. దీంతో పోలిస్తే కేవలం తొమ్మిది నెలల్లో అదానీ టోటల్ ధర 85 శాతం పతనమయ్యింది. అదానీ గ్రూప్‌నకు చెందిన 10 షేర్లు ప్రస్తుతం మార్కెట్లో ట్రేడవుతున్నాయి. అవి..అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ టోటల్ గ్యాస్, అదానీ విల్మార్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ పవర్, ఏసీసీ, అంబూజా సిమెంట్స్, ఎన్డీటీవీలు. వీటిలో ఎన్డీటీవీని అదానీ గ్రూప్ ఇటీవల కొనుగోలు చేసింది. మిగిలిన తొమ్మిది గ్రూప్ కంపెనీల్లో అదానీ పోర్ట్స్ మినహా మిగిలిన షేర్లన్నీ జనవరి 24 ధరలతో పోలిస్తే ప్రస్తుతం 20 నుంచి 70 శాతం నష్టాలతో ట్రేడవుతున్నాయి.

### హిండెన్‌బర్గ్ ఏమన్నదంటే..

కార్పొరేట్ అవకతవకల్ని పరిశీలించకపోయినా, అదానీ గ్రూప్ కంపెనీల ఆర్థిక పనితీరును ప్రకారం ఆయా షేరు ధరలు చాలా అధికమని ఇట్టే తెలిసిపోతుందని హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌లో వ్యాఖ్యానించింది. మౌలిక రంగ కంపెనీల వృద్ధి తీరు నిద్రాణంగా ఉంటుందని, లాభాల్లో వృద్ధి అంతంతమాత్రమేనని, అందుచేత అవి తక్కువ పీఈ (ప్రైస్ టు ఎర్నింగ్స్) రేషియోతో ట్రేడవుతాయని వివరించింది. అయినప్పటికీ, అదానీ లిస్టెడ్ కంపెనీల స్టాక్ విలువలు అధిక వృద్ధిని సాధించే టెక్నాలజీ కంపెనీలతో పోటీపడుతున్నాయని, సంవత్సరాల తరబడి కృత్రిమంగా షేర్ల ధరల్ని పెంచడం ఇందుకు కారణమని ఆరోపించింది.

# ప్రజలకు న్యాయం చేయలేని చేతకాని ప్రభుత్వం వైకాపాది

## సామాజిక బస్సుయాత్ర ఎవరి కోసం

## తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్



జనసముద్రం న్యూస్:అక్టోబర్,24.శ్రీ సత్యసాయి జిల్లా:జిల్లా ఇంచార్జ్ సోమశేఖర్:అమడగూరు న్యూస్: రాష్ట్రంలో ప్రజలు నరకయాతన అనుభవిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం సామాజిక బస్సుయాత్ర ఎవరి కోసం చేపడుతోందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్రం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాక్షస పాలనను తలపిస్తోందన్నారు.గత నాలుగన్నర సంవత్సరాలలో ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ,గిరిజన లపైన హత్యలు,హత్యయత్నాలు దాడులు అనేక దాడులు జరిగిన కూడా నోరు మెదపని మంత్రులు,ఎమ్మెల్యేలు,ముఖ్యమంత్రి,ఒక అజ్ఞాని,అయినటువంటి ప్రభుత్వ సలహాదారుడని చెప్పుకుంటున్నంటివాడు ఏ మాత్రం నోరు తెరవకుండా ఈరోజు సామాజిక బస్సుయాత్ర ఏ విధంగా పెట్టుకుంటారు అని మండిపడ్డారు.ఎవరికైనా న్యాయం చేశారా అని నిలదీశారు.రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఒక దలిత డాక్టర్ సుధాకర్ మాస్క్ లు అడిగినందుకు అతన్ని పిచ్చివాడిని చేసి చిత్రహింసలు పెట్టి నడిరోడ్డుపై బట్టలు విప్పేసి కొట్టి అతన్ని చంపారు ఇది సామాజిక న్యాయమా అని ప్రశ్నించారు.అదేవిధంగా గుంటూరులో బిసి విద్యార్థి అక్కను హత్యాచారం చేసి హత్య చేసిన నిందుతులను ఆ బిసి విద్యార్థి సోదరుడు హత్యాచారానికి పాల్పడినా వైకాపా గుండాలను ఎదిరించినందుకు ఆ బాలుడును చిత్రహింసలు పెట్టి తగలపెట్టారు.సామాజిక న్యాయమా అని అన్నారు.అదేవిధంగా వైకాపా ఎమ్మెల్సీ డ్రైవర్ సుబ్రహ్మణ్యంను అతికిరాతకంగా చంపి డోర్ డిలీవరి చేశాడు ఆనందబాబు ఇది సామాజిక న్యాయమా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఏంటి మీ సామాజిక న్యాయం దళితులు పైన బిసిల పైన అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారు.అంతేకాక కర్నూలు జిల్లా నంద్యాలలో మైనారిటీ కుటుంబం మీ వైకాపా నాయకులు వేధింపులు,నాయకులు ఆగడాలు తాళ లేక ఆత్మహత్యకు పాల్పడింది. అంతేకాక కలియుగ దైవము అయినటువంటి తిరుమల తిరుపతిలో కూడా మీ సామాజిక వర్గానికి పెద్దపీట వేసి అక్కడ మీకు ఏమి కావాలో అది చేసుకోంటున్నారని ఇదేనా మీ సామాజిక న్యాయం అని వైకాపా ప్రభుత్వంపై మండిపడ్డారు.ఇలా చెప్పుకుంటూపోతే చాలా వున్నాయి.పక్క రాష్ట్రం ముఖ్యమంత్రి అయినటువంటి తాగుబోతు సీయం,కేంద్రంలోని కొంతమంది పెద్దలు సలహాలతో నిజాయితీ గల ఒక మంచి నాయకుడుని అక్రమ కేసులతో అరెస్ట్ చేసి జైలుకి పంపారు.ఇలాంటి కేసులు నిలబడవు నిజం గెలుస్తుందని మీ కుట్రలు భయట పడతాయని ప్రజలే మీకు బుద్ధి చేబుతారన్నారు.రానున్న ఎన్నికలలో మీ పార్టీకి మీ నాయకులకు తగిన బుద్ధి చేప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.ఇప్పటికైనా మీ వైకాపా నాయకులు,మంత్రులు, ముఖ్యమంత్రి సామాజిక బస్సుయాత్రను మానుకోని చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులకు సాక్ష్యాలు చూపించాలని డిమాండ్ చేశారు.





# చిన్న వెంకన్న. లక్ష్మీనరసింహ.సన్నిధిలో

వైసిపివిఐపీ.నేతలు

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి వి పెద్దిరాజు )ఐ.ఎస్. జగన్నాధపురం,అక్టోబర్24 :ద్వారకా తిరుమల.రాష్ట్ర దేవాలయాల్లో ప్రముఖ దేవాలయమైన చిన్న వెంకన్న ఆలయానికి దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ కుటుంబసమేతంగా ఆలయానికి రావడం జరిగింది. ఆయనకు ఆలయ అధికారులు పూర్ణకుంభస్వాగతం పలికారు. మరియు ట్రాన్స్పోర్ట్ శాఖ మంత్రి విశ్వరూప్, రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు మార్గాన్ని భరత్ కుమార్ ఆలయానికి రావడం.వారికి ఆలయ అధికారులు స్వాగతం అందజేయగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వారికి స్వామివారి శేష వస్త్రాలను సమర్పించి వేద ఆశీర్వచనాలు అందించగా దేవాలయ ఈవో వేంద్ర త్రినాధరావు స్వామివారి జ్ఞాపకం ప్రసాదాలను అందించారు. అనంతరంచిన్న వెంకన్న ఆలయ దత్తత దేవాలయమైన ఐ.ఎస్.జగన్నాధపురం. నరసింహ స్వామి దేవాలయానికి ట్రాన్స్కో మినిస్టర్ విశ్వరూప్,ఎంపీ మార్గాన్ని భరత్ కుమార్, మంత్రివర్యులు కారుమూరి నాగేశ్వరరావు,స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు. మండల యువనేత బొండాడ వెంకన్నబాబు.నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు స్వామివారి దర్శనం దేవస్థానం ఆలయ అధికారులు ఎంతో ఘనంగా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో. మండల యువ నాయకుడు బొండాడ వెంకన్నబాబు, సొసైటీ చైర్మన్ గుర్రాల లక్ష్మణరావు, జడ్పిటిసి. చిగురుపల్లి సామిల్, ఫైనాన్స్ డైరెక్టర్ చెలికన్ రాజబాబు, డీసీఎంఎస్ డైరెక్టర్.జంగా. వెంకటకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ ప్రతాప్ నేను వాసు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు. పెద్దిరెడ్డిపద్మ జ్యోతి శ్రీనివాస్,సర్పంచి. పసుపులేటి ఏసుబాబు, సర్పంచ్ కామిరెడ్డి శ్రీనివాస్, దాకారపు అగ్గియ,పాల్గొన్నారు.



# దసరా సందర్భంగా పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ సామకోటి ఆదినారాయణ.

జనసముద్రం న్యూస్:అక్టోబర్,24.శ్రీ సత్యసాయి జిల్లా:జిల్లా ఇంచార్జ్ సోమశేఖర్:శ్రీ సత్యసాయి జిల్లా,పుట్టపర్తి న్యూస్: పుట్టపర్తి మున్సిపల్ జిల్లా కేంద్రం ఎనుములపల్లి పారిశుధ్య కార్మికులకు దసరా రోజున కలియుగ ప్రత్యక్ష దైవం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి చూపిన మార్గంలో ప్రేమే లక్ష్యం సేవే మార్గం అనే దృఢ సంకల్పంతో ప్రజల శ్రేయస్సు కోసం నిత్యం శ్రీ సత్యసాయి బాబా వారు చూపిన మార్గంలో నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న సత్యసాయి బాబా వారి భక్తుడు శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ.అనంతరం స్థానికంగా ఎనుములపల్లి గ్రామం నందు మంగళవారం నాడు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ...కలియుగ ప్రత్యక్ష దైవం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో పుట్టపర్తి మున్సిపల్ కార్మికులకు దాదాపు 28 మందికి నూతన వస్త్రాలను అందించి,వారు చేస్తున్నటువంటి వృత్తినీ దృష్టిలో ఉంచుకొని మా కార్మిక ప్రజలకు ఇస్తున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉందని అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలు మా వంతు సహాయంగా మా శక్తికి మించిన సేవా కార్యక్రమాలు గత కొద్ది సంవత్సరాల నుంచి చేస్తూనే ఉన్నానని దాదాపు 6 మండలాలలో కూడా పరిశుద్ధ కార్మికులకు నూతన వస్త్రాల అందించామని అలాగే శ్రీ సత్యసాయి జిల్లాలో చేస్తున్నటువంటి సేవలను గుర్తించి పెనుగొండ దర్గా ఆవరణంలో జరిగినటువంటి ఒక కార్యక్రమంలో నా సేవలను గుర్తించి నేషనల్ ఇంటిగ్రేడ్ అవార్డుతో పాటు నన్ను గౌరవంగా సన్మానించి అభినందనలు తెలియజేశారని ఇంకా ముందు ముందుకు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆశీస్సులు మాపై ఉంటే ఇంకా చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిసి జిల్లా నాయకులు దయ్యాల ఉమాపతి,తెలుగుదేశం పార్టీ నాయకులు ఈనాడు గంగాధర్,బీసీ నియోజకవర్గ నాయకులు శంకర్, లక్ష్మీనారాయణ మాజీ కౌన్సిలర్ కృష్ణవేణమ్మ ,వెంకట్ రాముడు, తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు,దకార్యకర్తలు పాల్గొన్నారు.





# సచివాలయం.కమ్యూనిటీ హాల్. ప్రారంభోత్సవం

## జగనన్న సురక్ష .వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న. వైసిపి విఐపి నేతలు

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి వి పెద్దిరాజు) సిహెచ్. పోతేపల్లి, అక్టోబర్ 24: ద్వారకాతిరుమల మండలం సిహెచ్ పోతేపల్లి గ్రామంలో.నూతన గ్రామ సచివాలయం మరియు కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రివర్యులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు, పినిపే విశ్వరూప్ , రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ , ఏలూరు పార్లమెంట్ సభ్యులు. కోటగిరి శ్రీధర్ బాబు, స్థానిక నియోజవర్గ.ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ , ద్వారకాతిరుమల మండల పరిషత్ అధ్యక్షులు బొండాడ మోహిని వెంకన్న బాబు , రాష్ట్ర ఫైనాన్స్ డైరెక్టర్ చలికాని రాజబాబు, జడ్పిటిసి చిగురుపల్లి సామిల్, మండల కన్వీనర్ ప్రతాప్ నేను వాసు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, మండల యూత్ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, పసుపులేటి ఏసుబాబు, కామిరెడ్డి శ్రీనివాస్, మండల జేఏసీ కన్వీనర్.భోగరాజు చిన్ని,స్థానిక సర్పంచ్, పార్టీ ప్రెసిడెంట్, ఎంపీటీసీ, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, అధికారులు మరియు పార్టీ, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# దివ్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తరపున భక్తాదులకు అన్నదానం

శ్రీ సత్య సాయి జిల్లా జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24 పెనుకొండ నియోజకవర్గం (పరిగి మండలం) మంగళవారం దసరా పండగను పురస్కరించుకొని పరిగి మండల కేంద్రంలోని జమ్మిచెట్టుకు పూజకు వచ్చే భక్తాదులకు అన్న ప్రసాద వితరణ చేపట్టిన దివ్య ఎడ్యుకేషనల్ చారిబుల్ ట్రస్ట్ పరిగి వేణుగోపాలరావు భక్తులకు చేపట్టిన అన్నదానం అద్భుతమైన కార్యక్రమం అని పరిగి వేణుగోపాలరావుకి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ లక్ష్మీదేవి శివశంకర్ మరియు భక్తాదులు ఈ విధంగా గ్రామంలో ప్రజలు కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# శ్రీ శ్రీ శ్రీ ఈశ్వరమ్మ దేవి శరన్నవరాత్రుల ఉత్సవం లో విజయదశమి రోజున అమ్మవారి కలిశారాధన

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి రిపోర్టర్ శంకర్ రాజు అక్టోబర్ 24 జన్సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంచిట్వేల్ మండలం కుమ్మర పల్లె గ్రామం నందు వెలసియున్న శ్రీ శ్రీ శ్రీ ఈశ్వరీ దేవి మఠం, గ్రామస్తుల ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల భాగముగా ఈరోజు దుర్గాదేవికి కలిశారాధన, వేద పండితులు అయినటువంటి శ్రీ దుర్గా స్వామి, ఆధ్వర్యంలో దుర్గాదేవికి కలిశారాధన ఈరోజు వేకువజాము నుండి అమ్మవారికి అభిషేకములు విజయదశమి రోజున అత్యంత ఘనముగా జరిగాయి. ఆరాధన మహెూత్సవములో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఈ మహెూత్సవానికి చుట్టుపక్కల గ్రామస్తులు అమ్మ దుర్గాదేవిని దర్శించుకుని, పసుపు ,కుంకుమ అర్చనలతో మంత్రోచ్ఛారణతో అమ్మవారికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భక్తులు పాల్గొని ఆరాధ్య దైవమైన దుర్గాదేవిని కొలుచుకున్నారు. తరువాత హెూమగుండంలో పూర్ణాహుతి హెూమం నెయ్యిని హెూమ గుండముగా వెలిగిస్తూ ఆచార్య ప్రకారం పలు సాంప్రదాయాల ప్రకారం హెూమ్మము జరిపించి చుట్టూ దంపతులు ప్రదర్శన చేస్తూ పరిహారాలు పోవాలని వేద పండితుల ద్వారా మంత్రోచ్ఛణ చేశారు. ఈశ్వరి దేవి గుడి చుట్టూ ప్రదర్శన చేస్తూ భక్తులు ఆనందోత్సవాలతో ఈ విజయదశమి సందర్భముగా అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం వందలాది మందికి అన్నదాన కార్యక్రమం కుమ్మరపల్లి వాస్తవ్యులు జరిపించారు. సాయంత్రం పలు గ్రామాలను ఈశ్వరమ్మ దేవి మేళ తాళాల మధ్య అమ్మవారిని వీధివీధిన ఊరేగింపుగా ఉత్సవం లో ప్రతి ఒక్కరు పాల్గొన్నారు. ఈ భాగ్యము ఈ ప్రాంత వాసులకు దక్కిందని ఘనముగా తెలియజేశారు.